



# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY








SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 8 సంచిక : 85 అమలాపురం ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ గురువారం 5 డిసెంబర్ 2024 పేజీలు : 12 వెల : 2/-





## విక్రాంత్, సాయిరెడ్డి, అరబిందో కంపెనీలపై

# సీఐడీ కేసు నమోదు

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :**

గత ప్రభుత్వ హయాంలో జరిగిన మరో బెదిరింపుల వ్యవహారం వెలుగులో వచ్చింది. కాకినాడ పోర్టు, కాకినాడ సెజ్‌లలో తన వాటాలను బలవంతంగా, బెదిరించి లాక్కున్నారంటూ కాకినాడ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ హెూల్డింగ్స్ ప్రైవేట్ లిమిటెడ్ యజమాని కర్నాటి వెంకటేశ్వరరావు (కేవీరావు) సీఐడీకి ఫిర్యాదు చేశారు. పోర్టులో రూ.2500 కోట్ల విలువైన తన వాటాను రూ.494 కోట్లకు,

- కాకినాడ పోర్టు, సెజ్‌లలో వాటాలను లాక్కున్నారంటూ యాజమాని కేవీ రావు సీఐడీకి ఫిర్యాదు
- పోర్టులో రూ.2,500 కోట్ల విలువైన వాటాకు రూ.494 కోట్లే ఇచ్చారని ఆరోపణ
- సెజ్‌లో రూ.1,104 కోట్ల షేర్లకు రూ.12 కోట్లే ఇచ్చినట్టు వెల్లడి
- విజయసాయి రెడ్డి, వైవీ సుబ్బారెడ్డి కొడుకు విక్రాంత్, అరబిందో కంపెనీపై కేసు నమోదు
- నాటి సీఎం జగన్‌కు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని వెల్లడి

సెజ్‌లో ఉన్న రూ.1109 కోట్ల విలువైన వాటాను కేవలం రూ.12 కోట్లకే లాక్కున్నారని సీఐడీ అదనపు డీజీకి ఫిర్యాదు అందించారు. దీంతో మంగళగిరి సీఐడీ అధికారులు సోమవారం కేసు నమోదు చేశారు. ఐపీసీ 506, 384, 420, 109, 467, 120(బి) రెడ్ విత్ 34 ఐపీసీ, భారతీయ న్యాయ సంహితలోని ఆర్గనైజ్డ్ క్రైమ్ బీఎన్ఎస్ 111 సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు.

**కేవీ రావు ఫిర్యాదులో ఏముంది? :** జగన్ మోహన్ రెడ్డి సీఎం అవ్వగానే తన కంపెనీకి రాష్ట్ర ప్రభుత్వంతో ఇబ్బందులు మొదలయ్యాయని ఆయన పేర్కొన్నారు. చెన్నైకి చెందిన శ్రీధర్ అండ్ సంతానం కంపెనీ, ముంబైకి చెందిన మరో సంస్థతోనూ ఆడిట్ చేయిస్తున్నా

మిగతా 2లో..

## అమిత్ షాను కలిసిన

# ప్రియాంక గాంధీ




**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ :**

కేంద్ర హెూంమంత్రి అమిత్ షాను వయనాడ్ ఎంపీ, కాంగ్రెస్ అగ్రనేత ప్రియాంక గాంధీ నేతృత్వంలోని కేరళ ఎంపీ బృందం బుధవారం కలిసింది. ఈ సందర్భంగా వయనాడ్ కొండచరియలు విరిగిపడి తీవ్రంగా నష్టపోయిన బాధిత కుటుంబాలను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు అమిత్ షాకు వినతి పత్రాన్ని అందించారు. కేంద్రమంత్రితో సమావేశం అనంతరం ప్రియాంక గాంధీ మీడియాతో మాట్లాడారు. వయనాడ్ విలయం కారణంగా అనేకమంద్రి ప్రజలు సర్వస్వం కోల్పోయారని, వారిని ఆదుకోవాలని ప్రధాని నరేంద్ర మోడీ, హెూంమంత్రి అమిత్ షాను కోరినట్లు ఎంపీ తెలిపారు. నాలుగు నెలలు గడుస్తున్నా.. ఇప్పటి వరకు బాధితులకు

మిగతా 2లో..

## తెలుగు రాష్ట్రాల్లో

# భూప్రకంపనలు



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :**

తెలుగు రాష్ట్రాల్లో పలుచోట్ల భూమి కంపించింది. ఏపీలోనూ, తెలంగాణలోనూ పలు జిల్లాల్లో భూప్రకంపనలు వచ్చాయి. ఇందులో భాగంగా... మణుగూరు, భద్రాచలం, చర్ల, కొత్తగూడెం, నాగులవంచ మండలాల్లో భూమి కంపించింది. ఇటు ఆంధ్రప్రదేశ్ లోనూ పలు ప్రాంతాల్లో భూమి కొన్ని సెకన్ల పాటు కంపించింది. తెలుగు రాష్ట్రాల్లో పలుచోట్ల భూప్రకంపనలు వచ్చాయి. ఇందులో భాగంగా... ఆంధ్రప్రదేశ్ లోని విజయవాడలో కొన్ని సెకన్ల పాటు భూమి కంపించింది. ఇదే సమయంలో... జగ్గయ్యపేట టౌన్, పరిసర గ్రామాల్లోనూ భూప్రకంపనలు

మిగతా 2లో..

## ఆస్తులు లాక్కోవడం

# జగన్‌కి అలవాటే

### షర్మిల అల్టిమేట్ కామెంట్




**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :**

వైసీపీ అధినేత మాజీ సీఎం వైఎస్ జగన్ కి అన్నీ ఇపుడు ప్రతికూలంగానే మారుతున్నాయి. ఆయన బలమైన టీడీపీ కూటమిని ఏపీలో ఎదుర్కొంటున్నారు. అదే సమయంలో సహజంగా విపక్షం వైపు నుంచి మద్దతు ఉండాల్సింది పోయి ఆయన మీదనే వారూ విమర్శలు ఎక్కు పెడుతున్నారు. కాంగ్రెస్ ఏపీ ప్రెసిడెంట్ వైఎస్ షర్మిల జగన్ సోదరి జగన్ నే ఎపుడూ టార్గెట్ గా చేసుకుంటూ వస్తున్నారు. ఆమె జగన్ ని రాజకీయంగా వ్యక్తిగతంగా కూడా విమర్శలు చేస్తూ ఉక్కిరిబిక్కిరి చేస్తున్నారు. వైసీపీ అయితే ఆమెను రాజకీయ నేతగా గుర్తినమని అంటోంది కానీ జనాల్లోకి ఆమె చేస్తున్న కామెంట్స్ వెళ్తున్నాయి. దాంతో

మిగతా 2లో..

# తెరపైకి 'సీజ్ ది రైస్'!



### స్టెల్లా నౌకలో మరోసారి తనిఖీలు

**కాకినాడ, విశ్వంవాయిస్ న్యూస్**

కాకినాడలోని యాంకరేజ్ పోర్టులో రేషన్ బియ్యం నిల్వచేసినట్లు చెబుతున్న స్టెల్లా ఎల్ పనామా నౌక విషయంలో పవన్ కల్యాణ్ తీసుకున్న నిర్ణయం "సీజ్ ది షిప్" తీవ్ర సంచలనంగా మారిన సంగతి తెలిసిందే. ఈ సమయంలో అది సాధ్యం కాదనే కామెంట్లు వినిపిస్తున్న

మిగతా 2లో..

## ఇక పోరుబాట

# గేరు మార్చిన జగన్ షెడ్యూల్ ప్రకటన..!!



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :**

మాజీ సీఎం జగన్ కీలక నిర్ణయం తీసుకున్నారు. ప్రభుత్వం ఏర్పాటై ఆరు నెలలు కావటంతో ఇక తమ పాత్ర పోషించేందుకు సిద్దమయ్యారు. ఎన్నికల్లో ఓటమి తరువాత కూటమి ప్రభుత్వం పైన మీడియా సమావేశాల ద్వారా టార్గెట్ చేస్తున్న జగన్..ఇక, పార్టీ నిరసనలకు నిర్ణయించారు. రైతు, విద్యార్థుల సమస్యల పైన పోరు

మిగతా 2లో..

## మధ్యాహ్నం భోజనం విషయంలో

# లోకేష్ కీలక నిర్ణయం

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :**


ఏపీలో ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలవుతున్న సంగతి తెలిసిందే. ఏ రోజు ఏమి కూరలు వండాలనే విషయంపై వీక్లీ మెనూ ఇచ్చి.. స్కూలు పిల్లలకు మధ్యాహ్నం పూట భోజనం పెడుతున్నారు. ఈ సమయంలో.. ఈ పథకంపై మంత్రి నారా లోకేష్ తాజాగా సంచలన నిర్ణయం తీసుకున్నారు. మధ్యాహ్న భోజన పథకం విషయంలో ఏపీ మంత్రి

మిగతా 2లో..



## త్వరలోనే మహిళలకు

# ఉచిత బస్సు




### అమలుపై కూటమి ప్రభుత్వం కీలక ప్రకటన

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :**

ఏపీలో రాజకీయ లెక్కలు వేగంగా మారుతున్నాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆరు నెలలు పూర్తవుతోంది. ఇప్పటి వరకు మౌనంగా ఉన్న వైసీపీ రైతులు..విద్యార్థుల సమస్యల పైన పోరాటం చేయాలని నిర్ణయించింది. అటు కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీల్లో సిలిండర్ల

మిగతా 2లో..

## ధాన్యం తేమ శాతం కొద్దిగా ఎక్కువగా ఉన్నా

# కనీస మద్దతు ధర చెల్లించండి

### జిల్లా జాయింట్ కలెక్టర్ టి.నిషాంతి




**అమలాపురం టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :**

రైతు సంక్షేమమే పరమావధిగా ప్రభుత్వం ఆరుగాలం శ్రమించి పండించిన వరి ఉత్పత్తులకు తేమ శాతం కొద్దిగా ఎక్కువగా ఉన్న ఎటువంటి తరుగులు విధించకుండా కనీస మద్దతు ధరలు చెల్లించేలా మిల్లర్లకు సూచించడం జిల్లా జాయింట్ కలెక్టర్ టి.నిషాంతి తెలిపారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అన్ని పారామీటర్లులో ధాన్యం నాణ్యత పరీక్షలు నిర్వహించేందుకు సాంకేతిక సహాయకులు, గ్రామ వ్యవసాయ సహాయకులు తదితరులు అందుబాటులో ఉంటూ రైతాంగానికి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తున్నారన్నారు. గోనె సంచులు సరఫరా, హమాలీలు నియామకం రవాణా ఏర్పాట్లను

మిగతా 2లో..

# ఎడిటర్ వాయిస్

## డాలర్ కల్లలు

డాలర్ పెత్తనానికి అడ్డుకట్ట వేసి ప్రత్యామ్నాయ కరెన్సీ మార్పిడి వ్యవస్థ వైపు బ్రిక్స్ దేశాలు అడుగులేయడం అమెరికాకు గుబులు పుట్టిస్తోంది. ఇంత కాలం తన ప్రపంచాధిపత్యానికి ఒక సాధనంగా ఉన్న డాలర్ పెత్తనానికి బ్రిక్స్ కూటమి నుంచి మొదటిసారి సవాల్ ఎదురవడంతో అగ్ర రాజ్యం ఉక్రోషంతో ఊగిపోతోంది. అధ్యక్షుడిగా రెండోసారి ఎన్నికైన ట్రంప్ గత వారం చేసిన హూంకరింపులు, బెదిరింపుల్లో ఇది స్పష్టంగా ప్రతిబింబిస్తున్నది. బ్రిక్స్ దేశాలపై చిందులు వేయడానికి రెండు రోజుల ముందు తెంపరి ట్రంప్ ఇరుగు పొరుగు దేశాలైన మెక్సికో, కెనడాలపై ఇదే విధంగా హూంకరించాడు. సరిహద్దుల గుండా అమెరికాలోకి ఈ రెండు దేశాలు వలసలను ఎగదోస్తున్నాయని, వాటిని ఆపకపోతే ఆ రెండు దేశాలపై 25 శాతం చొప్పున సుంకాలు విధిస్తానని బెదిరించాడు. అంతేకాదు చైనాపై ఇప్పుడున్న సుంకాలకు అదనంగా మరో పది శాతం విధిస్తానని హూంకరించాడు కూడా. ఇటువంటి బెదిరింపులకు భయపడేది లేదని, మీ ఊరికి మా వూరు ఎంత దూరమో, మా ఊరికి మీ వూరు కూడా అంతే దూరమని గుర్తుంచుకోవాలని ట్రంప్‌ను హెచ్చరించాయి. మెక్సికో, కెనడా సరిహద్దుల గుండా అమెరికాలోకి అక్రమంగా వలసలు వచ్చేవారిలో చాలావరకు కాయకష్టం చేసుకునే శ్రామికులు. వారి శ్రమే లేకుంటే అమెరికాకు ఒక్క పూట కూడా గడవదు. అసలు అమెరికా సౌధమే బానిసల శ్రమ పునాదులపై లేచిందన్న చారిత్రిక సత్యాన్ని ట్రంప్ ఉద్దేశపూర్వకంగానే విస్మరిస్తున్నారు. 2008లో తలెత్తిన మహా ఆర్థిక మాంద్యం తరువాత అమెరికా ప్రపంచాధిపత్యం బీటలువారనారంభించింది. దానిని నిలబెట్టుకోవడం కోసం డాలర్ కేంద్రంగా ఉన్న కరెన్సీమార్పిడి వ్యవస్థ స్విఫ్ట్‌ను అగ్ర రాజ్యం ఒక రాజకీయ సాధనంగా చేసుకుంటోంది. తద్వారా తన మాట వినని వెనిజులా, రష్యా వంటి దేశాల ఆస్తులను స్తంభింపజేస్తూ, వ్యాపార వాణిజ్య కార్యకలాపాలను నియంత్రించడం వల్లే 'బ్రిక్స్' దేశాలు ప్రత్యామ్నాయం వైపు దృష్టి సారించాల్సి వచ్చింది. పశ్చిమ దేశాల ఆధిపత్యంలోని సొసైటీ ఫర్ వరల్డ్ వైడ్ ఇంటర్ బ్యాంక్ ఫైనాన్షియల్ టెలి కమ్యూనికేషన్ (స్విఫ్ట్)కు ప్రత్యామ్నాయంగా 'బ్రిక్స్ బ్రిడ్జి' ని ఇటీవల కజాన్‌లో జరిగిన బ్రిక్స్ సదస్సు తెరపైకి తీసుకొచ్చింది. దీనికి బ్రిక్స్‌లోని రష్యా, చైనా, బ్రెజిల్, దక్షిణాఫ్రికాతో బాటు కొత్తగా సభ్యులుగా చేరిన ఇండొనేషియా, ఈజిప్టు, ఇథియోపియా, ఇరాన్, సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ పూర్తి మద్దతు తెలిపాయి. బ్రిక్స్‌లో సభ్యత్వం కోసం క్యూ కడుతున్న వెనిజులా, అర్జెంటీనా వంటి మరో 35 దేశాలు కూడా 'బ్రిక్స్ బ్రిడ్జి'కే మద్దతు తెలిపాయి. ఈ దేశాలు%ా% ప్రపంచ జనాభాలో దాదాపు సగం, జిడిపిలో 35 శాతానికిపైగా ప్రాతినిధ్యం వహిస్తున్నాయి. ఈ వాస్తవికతను పశ్చిమ దేశాలు జీర్ణించుకోలేకపోతున్నాయి. 50 ఏళ్ల క్రితం డాలర్లలో చమురు విక్రయాలు జరిపేందుకు సౌదీ అరేబియాతో కుదుర్చుకున్న 'పెట్రో డాలర్' ఒప్పందం అమెరికాకు అపారమైన లబ్ధి చేకూర్చింది. రెండో ప్రపంచ యుద్ధానంతరం కుదిరిన ఈ ఒప్పందాన్ని ఆసరాగా చేసుకుని చమురు సంపన్నమైన పశ్చిమాసియాపై పెత్తనం చెలాయించింది. ఆ దేశాల ఆంతరంగిక వ్యవహారాల్లో తలదూర్చింది. డాలర్ పెత్తనాన్ని ప్రశ్నించిన దేశాలను ఆర్థిక ఆంక్షలతో ముప్పుతిప్పలు పెట్టింది. తాజాగా ఉక్రెయిన్ యుద్ధంలో రష్యాను బలహీనపరిచేందుకు స్విఫ్ట్‌ను ఒక సాధనంగా ఉపయోగించింది. దీని నుంచి బయటపడేందుకు పుతిన్ చైనా, భారత్ వంటి దేశాలతో సొంత కరెన్సీలో వాణిజ్యం నిర్వహించారు. దీంతో రష్యాపై అమెరికా ఆంక్షలు బెడిసికొట్టాయి. ఇప్పుడు ట్రంప్ చేస్తున్న సుంకాల బెదిరింపు కూడా బెడిసికొట్టక మానదు. ఇతర దేశాలపై సుంకాలు పెంచడం వల్ల దిగుమతులు తగ్గిపోతాయి. దీంతో అమెరికన్లకు చౌకగా వస్తున్న విదేశీ ఉత్పత్తులు ఇకపై చాలా ఖరీదవుతాయి. ఇది అమెరికాలోని మధ్య తరగతిపై తీవ్ర ప్రభావం చూపుతుంది. ఇప్పటికే బ్రిక్స్ దేశాలతో అమెరికా వాణిజ్య లోటు 43,350 కోట్ల డాలర్లకు చేరింది. అంతేకాదు, మెషినర్ల నుంచి ఔషధాలు, అరుదైన ఖనిజాల కోసం అమెరికా బ్రిక్స్ దేశాలపైనే ఆధారపడుతోంది.



ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

(మొదటిపేజీ తరువాయి)

## ప్రియాంక గాంధీ

ఎలాంటి సాయం అందలేదన్నారు. " కాగా, జులై 30న వయనాడ్‌లో భారీ ప్రకృతి విలయం సంభవించిన విషయం తెలిసిందే. భారీ వర్షాలతోపాటు కొండచరియలు విరిగిపడి 231 మంది ప్రాణాలు కోల్పోయారు. వందలాది మంది నివాసాలు పూర్తిగా నేలమట్టమయ్యాయి. దీంతో అనేక మంది నిరాశ్రాయులయ్యారు. పుంఛిరిమట్టం, చూరల్‌మల ముండక్కై మూడు గ్రామాల్లో భారీ మొత్తంలో నష్టాన్ని మిగిల్చాయి. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బాధిత ప్రాంతాల్లో పర్యటించినప్పటికీ ఇంతవరకు పెద్దగా సాయం అందలేదని ప్రియాంక గాంధీ వ్యాఖ్యానించారు. కాగా, సహాయక చర్యలపై గురువారం సాయంత్రంలోగా అప్‌డేట్ చేస్తామని అమిత్ షా హామీ ఇచ్చారు. "హర్యానా బీజేపీ శాసనసభాపక్ష నేతగా నాయబ్ సింగ్ సైనీ ఎన్నిక: రేపు సీఎంగా ప్రమాణం" ఇది ఇలావుండగా, ఇటీవల వయనాడ్ లోక్‌సభ నియోజకవర్గానికి జరిగిన ఉపఎన్నికలో కాంగ్రెస్ పార్టీ తరపున ప్రియాంక గాంధీ వాద్రా పోటీ చేసి ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. రాహుల్ గాంధీ రాజీనామాతో ఖాళీ అయిన వయనాడ్ స్థానికి జరిగిన ఉపఎన్నికలో ప్రియాంక గాంధీ.. సోదరుడికి కంటే ఎక్కువ మెజార్టీ సాధించారు. దాదాపు 4 లక్షల ఓట్ల మెజార్టీతో ప్రియాంక ఘన విజయం అందుకున్నారు. ఈ నేపథ్యంలోనే వయనాడ్ ప్రజలకు అండగా ఉంటానని చెప్పారు. వయనాడ్ విపత్తు బాధితులను ఆదుకోవాలని కేంద్రాన్ని కోరారు.

## భూప్రకంపనలు

వచ్చినట్లు చెబుతున్నారు. దీంతో... అపార్ట్మెంట్ల నుంచి జనం బయటకు పరుగులు తీశారు. ఇదే సమయంలో... నందిగామ, విశాఖ-అక్కయ్యపాలెం, తిరువూరు, గంపలగూడెంతో పాటు ఉమ్మడి వరంగల్, ఖమ్మం జిల్లాల్లో స్వల్పంగా భూమి కంపించింది. ములుగు కేంద్రంగా బుధవారం ఉదయం 7:27 గంటలకు భూమి కంపించింది. రిక్టర్ స్కేలుపై 5.3 తీవ్రంగా నమోదైంది. వాకింగ్ కి వెళ్తున్నవారు ఈ భూకంప తీవ్రతను స్పష్టంగా ఎదుర్కొన్నట్లు చెబుతున్నారు. అదేవిధంగా... హైదరాబాద్ లోని బోరబండ, కార్మికనగర్, యూసఫ్ గుడ, జూబ్లీహిల్స్ వంటి ప్రాంతాల్లోనూ 2 నుంచి 3 సెకన్ల పాటు భూమికంపించినట్లు చెబుతున్నారు. దీనిపై అధికారులు పూర్తి వివరాలు వెల్లడించనున్నారని తెలుస్తోంది. కాగా... ఈ ఏడాది మార్చి 14న ఏపీలో భూకంపం సంభవించినట్లుగా నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ అధికారికంగా ప్రకటించిన సంగతి తెలిసిందే. తిరుపతిలో 13.84 అక్షాంశం, 79.91 రేఖాంశం వద్ద భూకంప కేంద్రం ఉన్నట్లు పేర్కొంది. ఇది రిక్టర్ స్కేలుపై 3.9గా నమోదైందని నాడు వెల్లడించింది. ఈ క్రమంలో... తాజాగా నేడు మరోసారి భూమి కంపించింది.

## తెరపైకి 'సీజ్ ది రైస్'!

వేళ.. అధికారులు మరోసారి స్టెల్లా నౌకను తనిఖీలు చేపడుతున్నారు! అవును.. రేషన్ బియ్యం నిల్వ చేశారంటూ స్టెల్లా ఎల్ పనామా నౌకలో మరోసారి తనిఖీలు చేపడుతున్నారు అధికారులు. దీనికోసం కస్టమ్స్, పోర్టు, పోలీస్, రెవెన్యూ, పౌరసరఫరాల అధికారులతో ఓ ప్రత్యేక బృందం సముద్రంలోకి వెళ్లింది. ఈ మల్టీ డిసిప్లీనరీ కమిటీ అక్కడున్న బియ్యం శాంపుల్స్ సేకరించి పరిశీలించనున్నారని అంటున్నారు. ఈ సందర్భంగా నౌకలో ఉన్న వాటిలో ఎంత మేర రేషన్ బియ్యం ఉన్నాయనేది గుర్తించనున్నారని అంటున్నారు. అయితే... నౌకను సీజ్ చేయడం దాదాపు అసాధ్యం అనే కామెంట్లు వినిపిస్తున్న వేళ.. అందులో ఉన్న రేషన్ బియ్యాన్ని గుర్తించి, దాన్ని మాత్రం సీజ్ చేసే అవకాశాలున్నాయని తెలుస్తోంది. అనంతరం నౌకను పంపించనున్నారని సమాచారం! మరోపక్క... ఈ స్టెల్లా నౌకను సీజ్ చేయడం దాదాపు అసాధ్యం అనే క్లారిటీకి అధికారులు వచ్చినట్లు కథనాలొస్తున్నాయి. అడ్మిరలజీ కోర్టులో ఈ విషయం నిలబడే అవకాశం చాలా తక్కువని భావిస్తున్నట్లు చెబుతున్నారు. పైగా... ఇది వేరే దేశానికి చెందిన నౌక కావడంతో.. సీజ్ చేయడం చెప్పినంత సులువు కాదని క్లారిటీకి వచ్చారని అంటున్నారు. కాగా... ఇటీవల కాకినాడలో పర్యటించిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. తన శాఖ పరిధిలోని విషయం కానప్పటికీ.. తుఫాను సమయంలో కూడా ధైర్యంగా సముద్రంలోకి వెళ్లి బియ్యం అక్రమ రవాణా అంటూ నౌకను సీజ్ చేయాలని ఆదేశించిన సంగతి తెలిసిందే. ఈ 'సీజ్ ది షిప్' వ్యవహారం జాతీయ స్థాయిలో చర్చనీయాంశం కాగా.. ట్విట్టర్ లోనూ ట్రెడింగ్ లో నిలిచింది. కాగా... నాడు తుఫాన్ కారణంగా సముద్రం అల్లకల్లోలంగా మారడంతో నౌకలోని లోడింగ్ నిలిచిపోయిన సంగతి తెలిసిందే! 35 వేళ టన్నులకు గానూ మూడు వేల టన్నులే లోడ్ చేశారనే కథనాలు వచ్చాయి. అయితే ఇప్పుడు తుఫాన్ ఎఫెక్ట్ లేకపోవడంతో మిగిలిన బియ్యం లోడ్ చేయాలని.. ఆలస్యం అయితే డెమరెజ్ భారం పడనుందని అంటున్నారు!

## ఆస్తులు లాక్కోవడం జగన్ కి అలవాటే

షర్మిలతో ఎలా రాజకీయాన్ని చేయాలో వైసీపీకి అసలు అర్థం కావడం లేదు. సంబంధాలే వదిలేసుకున్నా.. మిథాలీ లేటెస్ట్ గా షర్మిల తన అన్న జగన్ మీద అల్టిమేట్ కామెంట్ చేశారు. అది హాట్ గానే కాదు హార్ష్ గానూ ఉంది. ఎక్కడ గుచ్చాలో అక్కడ గట్టిగానే గుచ్చేస్తోంది. ఆ విధంగా జగన్ కి షర్మిల వేస్తున్న కౌంటర్లు గుక్క తిప్పుకోనీయడం లేదు అని చెప్పాలి. తాజాగా ఆమె జగన్ కి ఆస్తులు లాక్కోవడం అలవాటే అని ఘాటైన వ్యాఖ్య చేసి ఇరుకున పెట్టేశారు. ఈ ఆరోపణ ఆమె చేయడం లో చాలా టైమింగ్ తోనే వ్యవహరించారు అని అంటున్నారు. ఏపీలో జగన్ ప్రభుత్వం గతంలో చేసిన కార్యక్రమాల మీద ఒక వైపు కూటమి సర్కార్ ఆరా తీసి విచారణకు ఆదేశిస్తోంది. ఈ సందర్భంగా కూటమి పెద్దలు జగన్ మీద విమర్శలు చేస్తూనే ఉన్నారు. అదే టైం లో షర్మిల కూడా జగన్ కి ఆస్తులు లాక్కోవడం అలవాటు అంటూ చేసిన కామెంట్స్ వైసీపీ అధినాయకత్వాన్ని పూర్తిగా కార్నర్ చేశాయని అంటున్నారు. ఇందులో రాజకీయమూ ఉంది, వ్యక్తిగతమూ ఉందని అలా చాలా స్మార్ట్ గా జగన్ మీద షర్మిల కామెంట్స్ చేశారు అని అంటున్నారు. ఇంతకీ షర్మిల చేసిన కామెంట్స్ కి సందర్భం ఏంటి అంటే ఏపీలో ఏపీలో తవ్వి తీస్తే చాలా అక్రమాలు గత ప్రభుత్వంలో జరిగాయని కూటమి పెద్దలు అంటున్న క్రమం అని గుర్తు చేస్తున్నారు. ఏపీ ప్రభుత్వానికి చెందిన ఓడ రేవులను జగన్ సీఎం గా ఉండగా అమ్మకానికి పెట్టి అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారు అని షర్మిల ఆరోపించారు. 2021లో అదానీ గ్రూపునకు గంగవరం పోర్టుని విక్రయించడం అంటేనే వైసీపీ సర్కార్ చేసిన అధికార దుర్వినియోగం ఏంటి అన్నది తెలుస్తుంది అని ఆమె అన్నారు. ఏడాదికి రెండు వేల కోట్ల రూపాయలు లాభాలు తెచ్చిపెట్టే గంగవరం పోర్టుని కేవలం 640 కోట్ల రూపాయలకు జగన్ సర్కార్ అమ్మేసిందని ఆమె విమర్శించారు. అంతే కాదు కాకినాడ, కృష్ణపట్నం పోర్టులను కూడా జగన్ ప్రభుత్వం దారుణంగా దుర్వినియోగం చేసిందని షర్మిల తనదైన శైలిలో ఫైర్ అయ్యారు. ఈ విధంగా జగన్ ప్రభుత్వం అధికారాన్ని పూర్తి స్థాయిలో దువినియోగం చేసింది అని ఆమె ఆరొపైంచారు. జగన్ ప్రభుత్వంలో జరిగిన అక్రమాలకు సంబంధించి బాధ్యులు మీద కఠినమైన చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేస్తున్నారు. టీడీపీ కూటమి ప్రభుత్వం ఈ విషయంలో సరైన చర్యలు తీసుకోవాలని ఆమె కోరుతున్నారు. ఇక ఆస్తులు లాక్కోవడం జగన్ కి అలవాటే అన్న ఆమె కామెంట్ మాత్రం వైరల్ అవుతోంది. షర్మిలకు జగన్ కి మధ్య ఆస్తుల వివాదం ఉందన్న సంగతి తెలిసిందే. తనకు దక్కాల్సిన ఆస్తులను జగన్ తీసుకున్నారు అన్నదే ఆమె ఆరోపణ అని అంటునారు. దానికి ఆమె రాజకీయ విమర్శలతో ముడిపెట్టి ఎక్కడ కొట్టాలో అక్కడే కొట్టారని అంటున్నారు. మరి దీనికి వైసీపీ నుంచి రియాక్షన్ ఏ విధంగా ఉంటుందో చూడాల్సి ఉంది.

## ఇక పోరుబాట

బాటకు డిసైడ్ అయ్యారు. ఈ మేరకు నిరసనల కార్యాచరణ షెడ్యూల్ ప్రకటించారు. జనవరి రెండో వారం తరువాత జిల్లాల వారీగా పర్యటనల ప్రారంభిస్తానని జగన్ మరోసారి స్పష్టం చేసారు. వైసీపీ పోరుబాట మాజీ సీఎం జగన్ పార్టీ రాష్ట్ర స్థాయి సమావేశంలో నేతలకు కీలక దిశా నిర్దేశం చేసారు. ఆరు నెలల సమయం వేచి చూసినా ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని పేర్కొన్నారు. ప్రజల తరపున పోరాటాలు చేయాల్సిన సమయం వచ్చిందని వివరించారు. అందులో భాగంగా ముందు గా రైతులు, విద్యార్థుల సమస్యల పైన నిరసనలకు నిర్ణయించారు. రైతులకు రూ 20 వేల పెట్టుబడి సాయం తో పాటుగా ధాన్యానికి మద్దతు ధర, ఉచిత పంటల భీమా పునరుద్దరణ డిమాండ్ తో ఈ నెల 11న వైసీపీ నేతలు ర్యాలీలు చేయనున్నారు. కలెక్టర్లకు వినతి పత్రాలు ఇవ్వాలని నిర్ణయించారు. ప్రభుత్వ వైఫల్యాలపై ఇక, ఈ నెల 27వ తేదీన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పెంచిన కరెంట్ ఛార్జీల పైన అన్ని జిల్లాల్లోని విద్యుత్ ఎస్ఈ కార్యాలయాలు..సీఎండీ కార్యాలయాలకు స్థానిక ప్రజలతో వెళ్లి వినతి పత్రాలు ఇవ్వాలని డిసైడ్ అయ్యారు. కరెంట్ ఛార్జీల పెంపును తక్షణమే ఉప సంహరించుకోవాలని వైసీపీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. అదే విధంగా.. జనవరి 3న ఫీజు రీయంబర్స్ మెంట అంశం పైన పోరుబాట పట్టాలని జగన్ నిర్ణయించారు. విద్యార్థులకు పెండింగ్ బకాయిలు విడుదల చేయాలనే డిమాండ్ తో విద్యార్థులతో కలిసి జనవరి 3న అన్ని జిల్లాల కలెక్టర్ కార్యాలయాలకు వెళ్లి వినతి పత్రం ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నారు. ఇక ప్రజల్లోనే ఉండేలా విద్యార్థులకు ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలు విడుదల చేయాలని.. వసతి దీవెన బకాయిలు తక్షణమే చెల్లించాలని వైసీపీ డిమాండ్ చేస్తోంది. జనవరి రెండో వారం తరువాత జిల్లాల పర్యటన ప్రారంభిస్తానని జగన్ మరోసారి తాజా సమావేశంలో స్పష్టం చేసారు.

## లోకేష్ కీలక నిర్ణయం

నారా లోకేష్ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇందులో భాగంగా... ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని నిర్ణయించారు. పాఠశాల, ఇంటర్మీడియట్ విద్యపై నిర్వహించిన సమీక్షలో ఈ మేరకు ఈ ప్రకటన చేశారు. ఈ సందర్భంగా... 2018లో గత టీడీపీ ప్రభుత్వ హయాంలో ఇంటర్మీడియట్ విద్యార్థులకూ ఈ పథకం ఉండేదని.. దానివల్ల అప్పట్లో కాలేజీల్లో హాజరు గణనీయంగా పెరిగిందని తెలిపారు. అయితే.. 2019లో జగన్ ప్రభుత్వం ఈ పథకాన్ని రద్దు చేసిందని.. అయితే మళ్లీ టీడీపీ అధికారంలోకి రావడంతో ఈ పథకాన్ని అమలు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. పదోతరగతి పూర్తి చేసిన పేద విద్యార్థుల్లో డ్రాపౌట్స్ ఎక్కువగా ఉన్నారని.. అయితే, గవర్నమెంట్ కాలేజీల్లో మధ్యాహ్న భోజనం అందించడం ద్వారా డ్రాపౌట్స్ ను కొంత తగ్గించే అవకాశం ఉందని చెప్పిన మంత్రి లోకేష్... 'సంకల్ప్' ద్వారా చేపట్టిన మదింపు ఆధారంగా వెనుకబడిన విద్యార్థులను గుర్తించి.. లెక్చరర్లు, సిబ్బందిని కేర్ టేకర్లుగా నియమించాలని అన్నారు. దీనితో పాటు కాలేజీల్లో దెబ్బతిన్న బిల్డింగులకు మరమ్మత్తులు చేపట్టాలని.. రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 7న తల్లితండ్రులు-ఉపాధ్యాయుల సమావేశాన్ని నిర్వహించాలని.. ఆ సమావేశాలను సీఎం చంద్రబాబుతో పాటు తానూ హాజరవుతానని వెల్లడించారు. ఈ సమావేశాలు పండుగ వాతావరణంలో జరగాలని తెలిపారు. ఈ సందర్భంగా... విద్యార్థుల్లో నైతిక విలువలు పెంపొందించే పాఠ్యాంశాల కోసం ప్రభుత్వ సలహాదారు చాగంటి కోటేశ్వరరావు సలహాలు తీసుకోవాలని.. విద్యార్థులకు జపనీస్ విధానంలో జీవన నైపుణ్యాలు అలవరిచేలా చర్యలు తీసుకోవాలని.. పాఠశాల ఆవరణల్లో ఉద్యోగ మేళాలకు మినహా ఎలాంటి కార్యక్రమాలకూ అనుమతి ఇవ్వకూడదని లోకేష్ సూచించారు.

సర్టిఫికెట్ పోయింది

రామచంద్రపురం మండలం వెల్ల గ్రామానికి చెందిన ఎడ్ల.సుధీర్ కుమార్ తండ్రి అప్పలస్వామి వెల్ల జడ్పీహెచ్ హైస్కూల్లో పదో తరగతి చదువుకున్నాడు. 10వ తరగతి సర్టిఫికెట్లుతో వున్న బ్యాగ్ విజయవాడ వెళుతూ ఉండగా మార్గ మధ్యలో పడిపోయినవి,కావున ఎవరి కైనా దొరికిన యెడల అందజేయ వలసిన దిగా కోరుచున్నాము. సంప్రదించవలసిన నెంబర్ నెంబర్లను:

9248423999
9347848580

## ఉచిత బస్సు

పంపిణీ ఇప్పటికే ప్రారంభించింది. జనవరి లో కొత్త పథకాలు అమలు పైన కసరత్తు జరుగుతోంది. ఇదే సమయంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకం అమలు పైన ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణ కీలక ప్రకటన చేసారు. ఏపీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు పైన ఇప్పటికే అధికారులు ప్రభుత్వానికి నివేదిక సమర్పించారు. ఈ పథకం అమలు చేస్తున్న తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లో పర్యటించి అక్కడి వాస్తవ పరిస్థితులను నివేదించారు. ఈ పథకం అమలు కోసం చేస్తున్న ఖర్చు.. ప్రభుత్వం పైన భారం...వ్యతిరేకతలు వంటి వాటి పైన పూర్తి సమాచారం అందించారు. ఇక, ఏపీలోనూ ఈ పథకం అమలు గురించి కొంత కాలంగా ఉన్నత స్థాయిలో చర్చ జరుగుతోంది. ఇప్పుడు ఈ పథకం అమలు పైన ఏపీఎస్ ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణ కీలక వ్యాఖ్యలు చేశారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకం త్వరలోనే అమలు చేస్తామని చెప్పారు. అమలు దిశగా ఇప్పటికే అధ్యయనం చేస్తున్నట్లు వెల్లడించారు. త్వరలోనే మహిళలకు శుభవార్త చెప్పనున్నట్లు తెలిపారు. కసరత్తు పూర్తి కాగానే.. సాధ్యమైనంత త్వరలోనే ఉచిత బస్సు అమలు విధివిధానాలు ఖరారు చేస్తామని చెప్పారు. ప్రయాణికుల భద్రత తో పాటుగా సౌకర్యాలకు తొలి ప్రాధాన్యత ఇస్తున్నామనినారు. సంస్థను లాభాల బాట పట్టించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. సంస్థ కోసం 1600 కొత్త బస్సులను కొనుగోలు చేస్తున్నామని వెల్లడించారు.900 కొత్త బస్సులను ఇప్పటికే అందుబాటులోకి తీసుకొచ్చామని వివరించారు. ప్రయివేటు ఆపరేటర్లకు ధీటుగా ఆర్టీసీ బస్సులలో సౌకర్యాలను పెంచుతున్నామని పేర్కొన్నారు.

## కనీస మద్దతు ధర చెల్లించండి

ప్రభుత్వపరంగా కల్పించడం జరుగుతుందన్నారు. ధాన్యం విక్రయాలకు సంబంధించి ఎటువంటి అసౌకర్యం కలగకుండా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లను చేసిందన్నారు. మండల స్థాయిలోను డివిజన్ జిల్లా స్థాయి లోనూ కంట్రోల్ రూములు ఏర్పాటు చేసి రైతాంగ సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరించడం జరుగుతో%శీ%దన్నారు. జిల్లాలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల ద్వారా రైతులు పండించిన ధాన్యాన్ని కాపాడుకునే బరకాలు సరఫరా చేస్తున్నట్లు ఆమె వెల్లడించారు. ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటలలో ప్రతి రైతుకు ధాన్యం సొమ్ములు వారి వారి బ్యాంకు ఖాతాకు జమ అవుతున్నాయని ఆమె స్పష్టం చేశారు.

## సీఐడీ కేసు నమోదు

మంటూ సమాచారం ఇచ్చారని తెలిపారు. ఎంతో నిజాయతీగా నడుచుకున్నప్పటికీ.. ప్రభుత్వానికి రూ.994 కోట్లు ఎగ్గొట్టినట్లు వైసీపీ సర్కారుకు ఆడిట్ రిపోర్టు సమర్పించారని కేవీ రావు వెల్లడించారు. ఇదే సమయంలో విజయసాయి రెడ్డి తమకు ఫోన్ చేసి జగన్ మోహన్ రెడ్డి బాబాయ్ వైవీ సుబ్బారెడ్డి కొడుకు విక్రాంత్ రెడ్డిని కలవాలని చెప్పారని తెలిపారు. ఆయన దగ్గరకు వెళ్లి మాట్లాడగా.. 'మీ కుటుంబం జైలుకు వెళ్లకూడదనుకుంటే కంపెనీ షేర్లన్నీ అమ్మేయండి' అంటూ బెదిరించానని కేవీ రావు వాపోయారు. ఇది తన మాట కాదని, సీఎం జగన్ హుకుం అంటూ విక్రాంత్ రెడ్డి హెచ్చరించారని పేర్కొన్నారు.


దిక్కుతోచని పరిస్థితిలో కంపెనీ షేర్లు అమ్మడానికి ఒప్పుకున్నామని, 41.14 శాతంగా ఉన్న షేర్ విలువను కేవలం రూ.494 కోట్లుగా ఖరారు చేశామని, ఒప్పందం చేసుకోవాలంటూ హెచ్చరించారని కేవీ రావు తెలిపారు. ఒక్క ఏడాదిలోనే భారీ ఆదాయాన్ని సంపాదించే తమ కంపెనీ షేర్లకు ఇంత తక్కువ విలువ కట్టడం ఏమిటని ప్రశ్నించినా పట్టించుకోలేదని ఆయన వివరించారు. బెజవాడ బెంజ్ సర్కిల్‌లో స్థిరాస్తిని కూడా తక్కువ రేటుకు లాక్కున్నారని వివరించారు.


**కాకినాడ సెజ్‌లో ఏం జరిగింది? అరబిందో కేసు ఏంటి? :** కాకినాడ సెజ్‌ను 1999 నుంచి జీఎంఆర్‌తో కలిపి తాము అభివృద్ధి చేశామని కేవీ రావు తన ఫిర్యాదులో వెల్లడించారు. సెజ్‌లో 48.74శాతం తమ కుటుంబ వాటా కాగా, మిగిలింది జీఎంఆర్ వాటా అని వివరించారు. తమ వాటాగా 8 వేల ఎకరాల భూమి, పోర్టులో షేర్లు ఉన్నాయని, వైసీపీ సర్కారు బాధలు పడలేక సెజ్‌లో తమ భూమి, వాటాను రూ.400 కోట్లకు భాగస్వామి జీఎంఆర్‌కు అప్పగించాలనుకున్నామని తెలిపారు. వాస్తవానికి ఆ ఆస్తి విలువ రూ.1104 కోట్లే అయినప్పటికీ భాగస్వామి కావడంతో జీఎంఆర్‌కు వదిలేయాలనుకున్నామని, ఈ మేరకు అగ్రిమెంట్ కూడా కుదిరిందని పేర్కొన్నారు. అయితే ఈ డీల్‌ను రద్దు చేసుకొని భూమి మొత్తం తమకే అప్పగించాలంటూ అరబిందో యాజమాన్యం తమను బెదిరించిందని కేవీ రావు వివరించారు. భూమిని తమకు ఇవ్వకుంటే జైలుకు పోవాల్సి ఉంటుందని బెదిరించిందని పేర్కొన్నారు. రూ.12 కోట్లు మాత్రమే ఇచ్చి కాకినాడ సెజ్‌లో ఉన్న 48.74 శాతం తమ వాటాను లాక్కున్నారని వాపోయారు. తన కంపెనీ ఆదాయంలో 22 శాతం ప్రభుత్వానికి చెల్లించేలా ఒప్పందం ఉందని, అయితే 2019లో వైసీపీ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి ఇబ్బందులు మొదలయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు.

**జగన్ పట్టించుకోలేదు :** తమకు జరిగిన అన్యాయంపై నాటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని కేవీ రావు ఫిర్యాదులో కేవీ రావు వాపోయారు. తాడేపల్లిలోని జగన్ ప్యాలెస్‌కు విక్రాంత్ రెడ్డి తనను తీసుకెళ్లారని, పెద్దమనసుతో వేల కోట్ల వాటాను రూ.12 కోట్లకే ఇచ్చారంటూ జగన్‌కు విక్రాంత్ చెప్పారని వెల్లడించారు. అన్యాయం జరగబోతోందని చెప్పబోతుండగానే విక్రాంత్ రెడ్డి చెప్పినట్టు వినాలని జగన్ అన్నారని వివరించారు.

## కృష్ణంరాజు వైయస్సార్సీపికి రాజీనామా

### బండారు సమీక్షంలో జనసేనలో చేరిక





**కొత్తపేట, ఆత్రేయపురం విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలానికి చెందిన జనసేన పార్టీ మాజీ అధ్యక్షుడు చేకూరి కృష్ణంరాజు జనసేన పార్టీలో చేరారు. మండల జనసేన పార్టీ అధ్యక్షుడుగా సుదీర్ఘ కాలం సేవలందించిన చేకూరి కృష్ణంరాజు కొన్ని అనివార్య కారణాల వల్ల పార్టీని వీడిన చేకూరి కృష్ణంరాజు తిరిగి జనసేన పార్టీలో కొత్తపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ బండారు శ్రీనివాస్ సమక్షంలో పార్టీలో చేరడం జరిగింది. కృష్ణంరాజు వైయస్సార్సిపి పార్టీకి రాజీనామా చేసి నార్కెడిమిల్లిలో జరిగిన కార్యక్రమంలో పార్టీ నాయకుల సమక్షంలో బండారు శ్రీనివాస్ జనసేన కండువా కప్పి సాదరంగా పార్టీ లోనికి ఆహ్వానించారు. మండలంలో జనసేన పార్టీ బలోపేతం చేయటంలో గతంలో ఆయన చేసిన సేవలను పార్టీ కార్యకర్తలు, నాయకులు ఆయన సేవలు మండలానికి మళ్లీ అవసరమని కోరిక మేరకు ఆయనను పార్టీలోకి ఆహ్వానించి నట్లు బండారు శ్రీనివాస్ తెలిపారు. మండలంలో జనసేన పార్టీ మరింత బలోపేతం దిశగా తీసుకువెళ్లాలని ఈ సందర్భంగా చేకూరి కృష్ణంరాజును ఆయన కోరారు.మంచి నిర్ణయం తీసుకోని తిరిగి జనసేన పార్టీలో చేరిన చేకూరి కృష్ణంరాజు కొత్తపేట, ఆలమూరు, రావులపాలెం ఆత్రేయపురం మండలాలకు చెందిన మండల జనసేన పార్టీ అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు పిట్టా సత్తిబాబు కాకలిపాటి సత్య, బొక్కా ఆదినారాయణ, కంఠంశెట్టి చంటి, తులా రాజు, కైరం నాగేశ్వరరావు, కట్టప్ప, తుంగ బుజ్జి, ఎడ్ల శివ తదితరులు కృష్ణంరాజును అభినందించారు.

# జనవరిలో కొత్త రేషన్ కార్డులు జారీ

**రేషన్ బియ్యం అక్రమాల్లో సూత్రధారుల సంగతి తేల్చుతాం ❖ సంక్షేమ పథకాలు అందాలంటే రేషన్ కార్డు తప్పనిసరి**

**వైసీపీ పాలనలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదు ఉన్నవి తీసేశారు : ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్**

**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** కాకినాడ పోర్టులో రేషన్ బియ్యం అక్రమాల్లో సూత్రధారులు... పాత్రధారుల సంగతిని కూటమి ప్రభుత్వం తేల్చుతుందని రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) అన్నారు. ఈ పోర్టులో బియ్యం అక్రమ రవాణా చేస్తున్న నౌకను సీజ్ చేశామని చెప్పారు. ఇలా చేయడం వల్ల పదివేల మంది కార్మికుల పొట్టకొట్టినట్టు కొందరు భావించడం సరికాదని హితవు పలికారు. దిరాజమండ్రి ప్రెస్ క్లబ్ లో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ జగన్ పాలనలో జరిగిన అవినీతి, అక్రమాలను కూటమి ప్రభుత్వం నిగ్గు తేలుస్తుందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలంటే రేషన్ కార్డు తప్పనిసరిగా ఉండాలని, అందుకే తాము కూటమి ప్రభుత్వం జనవరిలో అర్హులందరికీ కొత్త రేషన్ కార్డులు జారీ చేస్తుందన్నారు. తమ ప్రభుత్వం అందరికీ సంక్షేమ పథకాలు అందించాలనే సంకల్పంతో పని చేస్తోందన్నారు. అమ్మపెట్టాపెట్టదు. అడుక్కు తిననివ్వదు అనే సామెతలా గత ఐదేళ్ల వైసీపీ పాలనలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని, పైగా ఉన్న రేషన్ కార్డులు తొలగించారని విమర్శించారు. కొత్తగా



పెళ్ళి చేసుకున్న అనేక మందికి నాటి వైసీపీ ప్రభుత్వం రేషన్ కార్డులు ఇవ్వలేదని మండిపడ్డారు. పేదల కష్టాలు తెలిసిన కూటమి ప్రభుత్వం పెన్షన్ తీసుకోని వారికి మూడు నెలల వరకు పెన్షన్ తీసుకునే అవకాశం కల్పించిందని,వైసీపీ హయాంలో ఒకనెల తీసుకోని వారి పెన్షన్ తిరిగి ఖజానాకు వెళ్ళి పోయేదని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు సంక్షేమ పథకాలు ఇవ్వాలనే సంకల్పంతో పని చేస్తుందన్నారు. వైసీపీ పాలనలో రూ.1000 పెన్షన్ పెంచడానికి ఐదేళ్లు పట్టిందని, కాని తమ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రూ.4 వేల పెన్షన్ ఒకేసారి ఇచ్చిందని, ఒకటో తేదీ ఆదివారం లేదా ఇతర సెలవు రోజు కాని వేస్తే ఒకరోజు ముందుగానే పెన్షన్ ఇంటివద్దే అందచేస్తున్న సంగతి అందరికి తెలిసిందేనని అన్నారు. దీపావళి నుంచి దీపం పథకం ద్వారా ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇస్తోందని, సంక్రాంతికి మహిళలకు ఉచిత బసు సౌకర్యం కల్పిస్తోందని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ చెప్పారు. ఇది ప్రజలు మెచ్చిన ప్రభుత్వమని, ఆర్థిక సమస్యలు ఉన్నా సంక్షేమ పథకాలు కొనసాగిస్తున్నామని చెప్పారు. జగన్ పోతూ పోతూ బకాయిలు పెట్టి పోయారని, కాంట్రాక్టర్లకు, ఇతర వాటికి బకాయిలు తీర్చుతూనే మరోవైపు సంక్షేమం కొనసాగిస్తున్నామని వివరించారు. జగన్ వదిలిపెట్టిన రోడ్ల గోతులు పూడ్చుతున్నామని చెప్పారు. పోలవరానికి కేంద్రం గ్రాంటు ఇచ్చిందని, కాని సజ్జల రామకృష్ణారెడ్డి అది అప్పు అనడం సరికాదని మండిపడ్డారు. వారికి ఇంకా అధికారమదం దిగలేదని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ఆగ్రహం వ్యక్తంచేశారు. విలేకరుల సమావేశంలో కూటమి నాయకులు మజ్జి రాంబాబు, బుడ్డిగ రాధా, ద్వారా పార్వతి సుందరి, కడలి రామకృష్ణ, అగురు ధన్ రాజ్, బూరా రామచంద్రరావు, గుత్తుల సత్యనారాయణ పాల్గొన్నారు.

**సీజ్ ది షిప్ వ్యవహారంలో ఐదుగురు ప్రభుత్వ శాఖలకు చెందిన**

# అధికారులతో ప్రత్యేక తనిఖీ బృందం

**జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి**





**కాకినాడ పోర్ట్, విశ్వంవాయిస్ :** కాకినాడ లంగరు రేవులో నిలిపిన స్టెల్లా ఎల్ నౌకలోని కార్గోలో పిడిఎస్ బియ్యం గుర్తించిన నేపధ్యంలో నౌకలో ఉన్న మొత్తం బియ్యాన్ని తనిఖీ చేసేందుకు 5 ప్రభుత్వ శాఖలకు చెందిన అధికారులతో కూడిన ప్రత్యేక తనిఖీ బృందాన్ని నియమించామని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ బృందంలో రెవెన్యూ, పౌరసరఫరాల శాఖ, పోలీస్, పోర్టు, కస్టమ్స్ శాఖలు, సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ ల నుండి మొత్తం 10 మంది అధికారులను సభ్యులుగా నియమించామని ఆయన తెలిపారు. రెవెన్యూ శాఖ నుండి పి.వి.వి.గోపాలకృష్ణ, పిఠాపురం తహశిల్దారు, పిఠాపురం, వి.వెంకటేశ్వరరావు, రెవెన్యూ ఇన్స్ పెక్టర్, పౌర సరఫరాల శాఖ నుండి యం.విజయ్ కుమార్, డిప్యూటీ తహశిల్దారు, సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ నుండి టి.సత్యరాజ్, పి.నాగప్రసాద్, టెక్నికల్ అసిస్టెంట్లు, పోలీస్ శాఖ నుండి యం.వి.వి.రవీంద్రనాద్, ఎస్.కే.జానీబాషా సబ్ ఇన్స్ పెక్టర్లు, పోర్టు డిపార్టుమెంటు నుండి ఆఎంవి ప్రసాద్, ఆర్ వెంకటేశ్వరరావు, పోర్టు కన్జర్వేటర్లు, కస్టమ్స్ డిపార్టుమెంటు నుండి పి.శ్రీధర్, సూపరింటెండెంట్ ప్రత్యేక తనిఖీ బృందంలో సభ్యులుగా నియమించడం జరిగిందన్నారు. ఈ అధికారుల బృందం స్టెల్లా ఎల్ నౌకలో లోడ్ చేసి ఉన్న మొత్తం బియ్యాన్ని నిబంధనల ప్రకారం తనిఖీ చేసి సమగ్రమైన నివేదిక సమర్పిస్తుందని, ఈ నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు చేపట్టడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలియజేశారు. జిల్లా కలెక్టర్ నియమించిన 10 మంది అధికారుల ప్రత్యేక తనిఖీ బృందం బుధవారం ఉదయం కాకినాడ లంగరు రేవు అధీనంలో ఉన్న స్టెల్లా ఎల్ నౌకకు చేరుకుని అందులో ఉన్న బియ్యం తనిఖీ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

# జనం కోసం ప్రధానమంత్రి జన ఔషధీ కేంద్రాలు

**ప్రజలు ఆదరిస్తేనే ప్రభుత్వ సంకల్పం సాకారం ▸ సామాన్యులకు..మోడీ గ్యారెంటీ**

**50 శాతం పైగా తక్కువ ధరలలో జనరిక్ మందులు ▸ అయినా వెలవెలబోతున్న కేంద్రాలు**

**జనాదరణ ఉంటేనే మనుగడ ▸ ప్రభుత్వం మరింత ప్రచారం చేయాలి**

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ ప్రత్యేక కథనం:** నేటి ప్రస్తుత కాలంలో అనారోగ్యం విషయంలో డాక్టర్ బిల్లుల తో సహా టెస్ట్ లు, స్కానింగ్, రక్త పరీక్షలు ఎక్స్ రే లు ఈసీజీలు హాస్పిటల్ బిల్లులుతో పాటు మోయలేని ఆర్థిక భారంగా మందుల బిల్లులు. ఇవన్నీ చూసి సగటు మనిషి అనారోగ్య సమయంలో ఉక్కిరి బిక్కిరి ఆందోళనవంటి అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వం ద్వారా మందులు. అందుబాటులో ఉండేలా ఆర్థిక భారం లేకుండా అత్యంత చౌకగా కేంద్ర ప్రభుత్వం భారతీయ జనఔషధీ కేంద్రాల ద్వారా మందులు అందిస్తోంది. ధర తక్కువగా ఉండడం వలన రోగులకు, వారి బంధువులకు ఉపశమనం కల్గిస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వభారతీయ జన ఔషధీ మందుల కేంద్రాలు 2008 వ సంవత్సరం నుంచి అన్ని వర్గాల ప్రజలకు ఈ జనరిక్ మందుల షాపులు అందుబాటు లోకి తెచ్చి మందులపై ప్రజలకు అనవసర ఖర్చు లేకుండా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రభుత్వం చేసింది. ఫలితంగా దేశంలో వివిధ రాష్ట్రాలలో ప్రస్తుతం సుమారు 13 వేల భారతీయ జన ఔషధీ మెడికల్ షాపులున్నాయి.. మారిషస్ లో కూడా మన కేంద్ర ప్రభుత్వం ఈషాపు ప్రారంభించి, విజయవంతంగా నిర్వహించడం ప్రజలు గుర్తించాలి. జనరిక్ మందులపై వాటిపై ఒక ఎమ్మార్పీ రేట్ ఉండటం, బయట ప్రైవేటు షాపుల వారు డిస్కౌంట్ తదితర పేర్లతో తగ్గించి ఇవ్వడం జరిగినా ఇంకా వినియోగదారుడుకి మాత్రం సదరు ప్రైవేటు జనరిక్ మందులతో సహా వాటి అన్ని ధరలు ఎక్కువగానే, పేషెంట్ ల జేబులకు చిల్లులు పడేలా ఉంటున్నాయి. కానీ ప్రభుత్వ ప్రధానమంత్రి మెడికల్ షాపు లో మందుల ధరల గరిష్ఠ చిల్లర ధరలు కూడా అత్యంత తక్కువగా ఉండి, దానిపై. ఉన్న తక్కువ ధరకే వినియోగదారుల కు అందించడంతో బయట షాపులకు, ప్రభుత్వ షాపు కి స్పష్టమైన







తేడా చాలా ఉంది. సామాన్యులకు ప్రధాని మోడీ గ్యారెంటీ గా,వికసిత భారత్ లో భాగంగా భారతీయ జన ఔషధీ కేంద్ర జనరిక్ రిటైల్ మెడికల్ షాపులు నేడు పలుచోట్ల అందుబటులో నడుస్తున్నాయి. ప్రధానమంత్రి జన ఔషధీ మందుల ధరలు బయట వాటితో పోల్చితే సుమారు 50 నుంచి 90 శాతం వరకూ కూడా తక్కువగా ఉండటం వినియోగదారులకు అతి పెద్ద ఊరట అవుతుంది. ప్రధానమంత్రి జనఔషధీ తాడితోట బైపాస్ రోడ్ లో. మహిళల నెలసరి ప్యాడ్స్ కేవలం 10రూపాయలకే బి.పి,షుగర్, కీళ్ళ నొప్పులు, గ్యాస్ట్రిక్, తదితర మందులతో పాటు గుండె, కిడ్నీ సంబంధిత వివిధ వ్యాధులకు 2300 రకాలు మందులు,ప్రోటీన్ పౌడర్లు, సర్జికల్ మందులతో పాటు పిల్లలు,మహిళలు, వృద్ధులకు అవసరమైన నాప్కిన్ ప్యాడ్స్ కూడా ప్రభుత్వం అన్నివర్గాల ప్రజలకు తక్కువ ధరలో లభిస్తున్నాయి. నమ్మకమైన మందులు, నాణ్యమైన ఉత్పత్తులు అందిస్తున్న ఈ కేంద్రలో మహిళ ల నెలసరి పాడ్స్ కేవలం పది రూపాయలకే పది అందించడమే కాక రెగ్యులర్ తో పాటు పెద్ద సైజు లు కూడా ఈ కేంద్రాలలో అందుబాటులో ఉంటున్నాయి. జనరిక్ ఔషదాల యందు ప్రధానమంత్రి జన ఔషధీ వేరయా అతి తక్కువ ధరలతో దేశం మొత్తం మీద భారతీయ జనఔషధీ కేంద్ర జనరిక్ మందులు మాత్రమే అత్యంత తక్కువ ధరలో ప్రజలకు చేరువలో అందించడం జరుగుతుంది. జనరిక్ మందులు పనిచేయవు అనేది కేవలం అపోహ, పుకార్లు మాత్రమేనని, సాధారణ మందులకు జరిగే వివిధ నాణ్యతా పరీక్షలమాదిరి జనరిక్ మందులకు కూడా అన్ని రకాల నాణ్యతా పరీక్షలు చేసే మార్కెట్ లోకి తెస్తారు. కేంద్ర ప్రభుత్వ భారతీయ జనఔషధీ కేంద్ర జనరిక్ బయట జనరిక్ మందుల కన్నా కూడా 50 శాతం మించి తక్కువ ధరకే లభించడం జరుగుతుంది. ఉదాహరణకు జ్వరం కు వాడే పారాసిటమాల్ కేవలం ఒక్క రూపాయి కే అందిస్తున్నారు. అలాగే బీపీ కు వాడే ఆమ్లోడిపిన్ తో కలిసిన అటన్ లాల్ మాత్రల స్ట్రిప్ కేవలం 7రూపాయలకు,గ్యాస్ట్రిక్ మాత్రల స్ట్రిప్ సుమారు 12రూపాయలు గా ఉంటే బయట జనరిక్ షాపులలో ఆవే మందులు 30, 40 శాతం గరిష్ఠంగా ఉండటం చూస్తుంటే. జనరిక్ నందు జన ఔషధీ వేరయా అని అనక తప్పదు. ప్రజల సౌలభ్యం కోసం ఏర్పాటు చేసిన ప్రధాన మంత్రి జన ఔషధీ కేంద్రాలు ఖాయంగా అన్ని వర్గాల ప్రజలకు పెద్ద ఊరట అనేది నిజం. జన ఔషధీ కేంద్రాల్లో వాటిపై ముద్రితమై ఉన్న అతి తక్కువ ఎం ఆర్ పి ధరలకే అందించి వినియోగదారుల నమ్మకాన్ని చూరగొంటున్నారు. ప్రజల కోసం ఏర్పాటు చేసిన ఈ కేంద్రాల సేవలు ఉపయోగించు కుంటే ప్రభుత్వ లక్ష్యం నెరవేరినట్లే. కార్పొరేట్ షాపుల హంగామాలు,ప్రచార ఆర్భాటాలు ఇక్కడ ఏమాత్రం కనపడక పోయినా ఆయా పెద్ద షాపు ల వారు ఇచ్చే డిస్కౌంట్ ధరల కన్నా కూడా జన ఔషధీ కేంద్ర ప్రభుత్వ మందులే తక్కువ ఎమ్మార్పీ ధరలో ఉండటం గమనార్హం.


**రాజమండ్రి తాడి తోటలో :** జన ఔషధీ కేంద్రాలు ఇన్నేళ్ళు ఉత్తరాది రాష్ట్రాలలో, కర్నాటక, తమిళనాడులో మాత్రమే విశేష ఆదరణ ఉన్న ప్రధాన మంత్రి జన ఔషధీ రిటైల్ మందుల దుకాణాలు ఇపుడు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నాయి. అందులో భాగంగా రాజమండ్రి తాడితోట బైపాస్ రోడ్ షాపింగ్ కాంప్లెక్స్ లో కూడా అందుబాటులో ఉండటం గోదావరి జిల్లా ప్రజలకు, రాజమండ్రి వాసులకు ఉపయుక్తంగా ఉంటుందనడంలో సందేహం లేదు. ఆయా కేంద్రాలు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు, సాయంత్రం 5 నుంచి 9 వరకు తమ కేంద్రాల సేవలు అందుబాటులో ఉంటున్నాయి. అయితే , ప్రజాదరణ ఉంటే ఇంకా ఎక్కువ పనిగంటలు పనిచేయడానికి తాము సిద్ధమని కేంద్రాల నిర్వాహకులు చెబుతున్నారు. ప్రజాదరణ ఉంటే మరిన్ని షాపులు వచ్చే అవకాశాలు న్నాయి. తమ షాపుల నుంచి వృద్ధులకు ఇంటి వద్దకే మందులు ఉచిత డెలివరి చేస్తామని, తమ వద్ద లేని మందులు కూడా తెప్పించి మరీ అందిస్తామని బై పాస్ రోడ్ జన ఔషధీ షాపు నిర్వాహకులు చెప్పేమాట. నిబద్ధత, సేవాభావం, సామాజిక భాధ్యతతో లాభాపేక్ష తక్కువగా, ప్రజలకు ఉపయోగం ఎక్కువగా ఉండే తమ షాపు ల సేవలు ఉపయోగించుకోవాలని ప్రభుత్వ వర్గాలు, జన ఔషధీ నోడల్ అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వ జన ఔషధీ షాపు లలో మందులు కార్పొరేట్ దుకాణాలు, చైన్ షాపులు, తదితర షాపులు ఇచ్చే డిస్కౌంట్ లు తదితర ఆఫర్ల తరువాత కూడా ప్రభుత్వ ప్రధానమంత్రి జన ఔషధీ జనరిక్ మందుల ధరలు వీళ్ళందరికన్నా తక్కువ ధర కే అందించడం నిజంగా అట్టడుగు వర్గాలు, మధ్యతరగతికే కాదు అన్నివర్గాల ప్రజలకు లాభదాయకమే.

**ఉచిత వైద్య శిబిరాలకు ఊరట జన ఔషధీ మందులు :** నాణ్యత, నమ్మకంతో సహా అత్యంత చవకగా అందిస్తున్న కేంద్ర ప్రభుత్వ ప్రధానమంత్రి జన ఔషధీ విభిన్నమైన మందుల్ని ఉచిత వైద్య శిబిరాలకు, అనాధ, నిర్భాగ్యులైన వృద్ధులకు, చిన్నారులకు ఎవరికైన ఉచిత వితరణ గా అందించాలి అనుకునే పెద్దమనసు కల స్వచ్ఛంద సంస్థలకు బాసటగా సంతృప్తిని పంచేలా పెద్దమొత్తంలో. ప్రధాన మంత్రి జన ఔషధీ జనరిక్ మందులు పంపిణీ చేసే వెసులుబాటు, అవకాశం ఈ కేంద్రాల ద్వారా లభిస్తుంది. ప్రభుత్వం కూడా ప్రైవేటు జనరిక్ మందుల దుకాణాల కన్నా తాము సామాన్యుల కోసం, అన్నివర్గాల ప్రజల కోసం అతితక్కువ ధరకు అందిస్తున్న ప్రభుత్వ ప్రధాన మంత్రి జన ఔషధీ కేంద్ర జనరిక్ మందులనే వాడించి పేదలకు ఊరట కలిగించేలా జన ఔషధీ మందుల వాడకంకు ప్రోత్సహిస్తుంది. అందుల భాగంగా ప్రభుత్వ, ప్రైవేట్ వైద్యులను కంపెనీలకు లాభాలు తెచ్చే మందులు కంపెనీ పేర్లతో కాక, ఔషధం పేరుతో మాత్రమే మందుల చీటీ వ్రాసేలా తద్వారా జనరిక్ మందుల వాడకాన్ని పెంచి ప్రజలకు మందుల ఆర్థికభారం లేకుండా ఎప్పటికపుడు అధికార యంత్రాంగాన్ని, వైద్యులను ఆదేశాలు జారీ చేస్తుంది. అట్టడుగు ప్రజలకు అనారోగ్యసమయంలో మేలు జరగాలన్న కేంద్ర. ప్రభుత్వ సంకల్పం క్షేత్రస్థాయిలో అమలు జరిగితే, ప్రజాదరణ ఉంటే వచ్చే రోజుల్లో మరిన్ని ప్రధానమంత్రి జన ఔషధీ కేంద్ర రియల్ జనరిక్ షాపులు అందుబాటులోకి వచ్చే అవకాశాలు పుష్కలంగా కనిపిస్తున్నాయి. ప్రజల కోసం కేంద్రప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రభుత్వ ప్రధానమంత్రి జన ఔషధీ జనరిక్ షాపులను ప్రజలు ఆదరిస్తే, ప్రభుత్వం కూడా పెద్దస్థాయిలో ప్రచారం చేసి క్షేత్రస్థాయి ప్రజలకు వివరిస్తే జన ఔషధీ కేంద్రాలు విజయవంతం అవుతాయి. ఇప్పుడిప్పుడే కేంద్ర ప్రభుత్వం తో పాటు రాష్ట్ర ప్రభుత్వంలో బీజేపీ కు చెందిన ఆరోగ్య శాఖా మంత్రి ఇటీవల శాసనసభలో ప్రజలకు అందరి కన్నా చవక ధరలో మందులు అందించే ప్రధాన మంత్రి జన ఔషధీ కేంద్రాల విజయవంతం కోసం, మరిన్ని కేంద్రాల స్థాపన దిశగా అడుగులు వేస్తున్నామని ప్రకటించారు అంతే కాక అన్ని వర్గాల ప్రజలకు ప్రధానమంత్రి జన ఔషధీ కేంద్రాలు ప్రైవేటు జనరిక్ మందుల షాపు లకన్నా ఎక్కువ ఉపయోగకరమని, వీటి ధరలు తక్కువలో వస్తాయన్న విషయాన్ని ప్రజలకు వివరించేలా ప్రభుత్వ యంత్రాంగాన్ని, జన ఔషధీ అధికారుల సేవలు విస్తృతంగా ఉపయోగించుకుంటే వికసిత భారత్ కేంద్ర ప్రభుత్వ సంకల్పంలో భాగమైన ప్రధాన మంత్రి జన ఔషధీ కేంద్రాలు ప్రజల ఆదరణ పొందే అవకాశాలు న్నాయి.



*ప్రధాన మంత్రి జనఔషధీ మందులు వాడటం మొదలు పెట్టాక నాకు ఖర్చు చాలా తగ్గింది సామాన్యుడిని అయిన నాకు ఎంతో ఉపయోగంగా ఈ కేంద్రం మరియు ఇక్కడి మందులు. ప్రధానమంత్రి ధన్యవాదములు*

*-కృష్ణావతారం*



*బీపీ షుగర్ కు మా ఇంట్లోకి మందులు సుదీర్ఘ కాలంగా వాడుతున్న మేము ప్రధాన మంత్రి జన ఔషధీ షాపు లో వాడటం మొదలు పెట్టిన ఈ ఐదు నెలల నుంచి నాణ్యత తో పాటు ఖరీదు మిగిలిన వాటితో పోలిస్తే చాలా తక్కువగా ఉండటంతో మాకు ఆనందంగా ఉంది.*

*మహాపాత్రో, ధవళేశ్వరం*

## విద్యార్థులకు పండ్లు..పుస్తకాలు పంపిణి



### అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ విద్యా ప్రసన్న

**రావులపాలెం, విశ్వం వాయిస్ న్యూస్ :** స్థానిక పితానివారి పాలెం రావులపాలెం మండలం మండల ప్రజా పరిషద్ ప్రాథమిక పాఠశాల లో ఉమెన్ డెవలప్మెంట్ ట్రస్ట్ చైర్మన్ అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడరు బూసీ విద్యా ప్రసన్న పిల్లలకు పండ్లు,పుస్తకాలు మరియు వాటర్ బాటిళ్లు విద్యార్థులకు అందించారు .ఈ కార్యక్రమం లో విద్యార్థులు అందరూ బాగా చదివి పై స్థాయికి చేరుకుని దేశానికి సేవ చేయాలని ఆమె పేర్కొన్నారు ఈ కార్యక్రమానికి స్కూల్ ఉపాధ్యాయులు సి. ఎచ్ త్రిమూర్తులు, కృష్ణకాంత్ మరియు స్కూల్ చైర్మన్ జ్యోతి, రాయుడు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో అసాంఘిక కార్యకలాపాలకు ఇకపై డ్రోన్‌లతో చెక్



### జిల్లా ఎస్.పి. బి.కృష్ణారావు ఐ.పి.ఎస్

**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్:** అధునాతన సాంకేతికతను అందిపుచ్చుకొని డ్రోన్ కెమెరాల వినియోగంలో నిష్ణాతులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో పోలీస్ సిబ్బందికి ప్రత్యేక శిక్షణ తరగతులు ఏర్పాటు చేసిన డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు, ఐ.పీ.ఎస్, డా.బి.ఆర్. అంబే ద్కర్ కోనసీమ జిల్లాలో అసాంఘిక కార్యకలాపాల కట్టడి, ప్రతి పోలీస్‌స్టేషన్‌లో ఒక కానిస్టేబుల్‌కు డ్రోన్ ఆపరేటింగ్‌పై శిక్షణ ఇవ్వాలనే ఉద్దేశ్యంతో 04.12.2024 బుధవారం డ్రోన్ ఆపరేటింగ్‌పై శిక్షణా కార్యక్రమంను జిల్లా పోలీస్ కార్యాలయం నందు ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పితో పాటు అదనపు ఎస్పి ఎ.వి.అర్.పి.బి. ప్రసాద్ , ఏ.అర్ డిఎస్పి సుబ్బరాజు, డి.సి.అర్.బి, ఎస్.బి మరియు సోషల్ మీడియా ఇన్స్పెక్టర్స్ పాల్గొన్నారు.



### ఘనంగా నిర్వహించిన
## కరప మండల పాస్టర్ ఫెలోషిప్ ఫ్యామిలీ క్రిస్మస్



**కరప, విశ్వం వాయిస్ న్యూస్ :** కరప మండలం వేలంగి గ్రామంలో మండల పాస్టర్స్ ఫెలోషిప్ ప్రెసిడెంట్ రెవ పి సత్యప్రసాద్ బాబు ఆధ్వర్యంలో కరప మండల పాస్టర్స్ ఫెలోషిప్ ఫ్యామిలీ క్రిస్మస్ ఘనంగా జరిగినది. ఈ కార్యక్రమంలో డా.ఆర్ ప్రతాప్ కుమార్ డా. జే పాల్ ప్రసాద్, డా. పి సామ్యూల్ రాజు, జిల్లా వైస్ ప్రెసిడెంట్ ఐ జాన్ సూరి ప్రకాష్ , చైర్మన్ డా స్టీఫెన్ బాబు నడిపించగా, క్రిస్టమస్ సందేశమును డా.ఏ ప్రసాద్ పౌల్ బోధించారు మండపేట, కోనసీమ జిల్లా అధ్యక్షులు డా.డి శామ్యూల్ సాగర్, సెక్రెటరీ సీరం ఐజాక్, ట్రెజరర్ మిస్ప విజయ్ కుమార్, స్మార్ట్ సిటీ రీజనల్ అధ్యక్షులు డా. డి జాషువా గిరిలు శుభాకాంక్షలు తెలియజేశారు. ఎడ్యుకేషనల్ వెల్ఫేర్‌కి చెల్లబోయిన శ్రీనివాసరావు (జోన్ 2 కోఆర్డినేటర్) 10000/-, పంపన విజయరాజు 5000/-, సువార్తికులు యు. ఏసుదాసు 5000/- , విరాళములు అందించారు . ఈ కార్యక్ర మంలో ఆఫ్టర్నూన్ సెక్షన్‌లో దైవ సేవకురాలుకి రెండు ఎగ్జామ్స్ కండక్ట్ చేసి ప్రత్యేకమైన బహుమతులు అందించారు. మరియు 2021, 2022, 2023 కరప మండల పాస్టర్స్ ఫెలోషిప్ సంక్షేమ పథకం ద్వారా మిగులు ధనము 62,000 ఎఫ్డిని ట్రెజరర్ డా ఆర్ ప్రతాప్ కుమార్ కమిటీ వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో వేలంగి గ్రామ సర్పంచ్ నీలిమ రాజేష్ గ్రామ సీనియర్ నాయకులు చంద్రు వెంకన్న రావు, చంద్రు నాగేశ్వరరావు, వెలుగుల లచ్చారావు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

# గ్రామస్థాయిలో భూ వివాదాల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు

### జిల్లా జాయింట్ కలెక్టర్ టి.నిషాంతి



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ సమస్యలపై దృష్టి సారించి డిసెంబర్ 6 నుండి రానున్న 2025 జనవరి 8 వరకు రెవెన్యూ సదస్సులను గ్రామస్థాయిలో నిర్వహించనున్నట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ టి.నిషాతి తెలిపారు. బుధవారం రాష్ట్ర భూ పరిపాలన ముఖ్య కమిషనర్ జి.జయలక్ష్మి అమరావతి నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి రెవెన్యూ సదస్సుల నిర్వహణ విధివిధానాలు పట్ల జిల్లా కలెక్టర్లు, జిల్లా జాయింట్ కలెక్టర్లకు దిశా నిర్దేశం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ గ్రామస్థాయిలో భూ వివాదాల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు డిసెంబరు 6 నుంచి జనవరి 8 వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. సమస్యల పరిష్కారంపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించి గ్రామస్థాయిలో భూ వివాదాల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశించిందన్నారు. ఈ మేరకు ప్రభుత్వం రెవెన్యూ సదస్సుల షెడ్యూలు ప్రకటించిందన్నారు. 22 ఏ, ఫ్రీహెరీల్డ్, భూ ఆక్రమణలపై ఫిర్యాదులు స్వీకరించనున్నారన్నారు. గ్రామ, మండల, జిల్లా స్థాయిలో షెడ్యూల్ ప్రకటించాలని ఆదేశాలు జారీ చేశారన్నారు. ప్రజల నుంచి పిటిషన్ల తోపాటు ఆర్టీజీఎస్, ఏపీ సేవ పోర్టల్ ద్వారా అర్జీలు తీసుకోవాలని ప్రభుత్వం స్పష్టం చేసిందన్నారు. గ్రామ స్థాయిలో షెడ్యూల్ ప్రకటించి, సదస్సు నిర్వహణకు ముందే సదరు గ్రామానికి సమాచారం ఇవ్వాలని ఆమె స్పష్టం చేశారు. భూ వివాదాలు తగ్గించేలా రెవెన్యూ సదస్సులు ఉండాలని, భూ సమస్యల పరిష్కారానికి ఎటువంటి రుసుము వసూలు చేయరని ఆమె స్పష్టం చేశారు. వీలైనంత వరకు సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించే దిశగా చర్యలు చేపడతారన్నారు. అక్కడికక్కడే పరిష్కారానికి ఆస్కారం లేని సమస్యలను నిర్దేశిత ప్రొసీజర్ ప్రకారం తదుపరి పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఆక్రమణల్లో భూములు కోల్పోయిన బాధితులకు అండగా నిలిచి న్యాయం చేకూర్చాలన్నారు. భూ వివాదాల పరిష్కారమే ధ్యేయంగా ఈ సదస్సులు జరుగుతాయని ఆమె వెల్లడించారు. భూ వివాదాల పరిష్కారం కోసం ప్రజల నుంచి గ్రామ సభల ద్వారా వచ్చిన అభ్యర్థనలు, ఫిర్యాదులపై ప్రజలకు రసీదు అందించడం జరుగుతుందన్నారు. రీ-సర్వే పూర్తయిన గ్రామాల్లో నిర్వహించిన సభల ద్వా రా వచ్చిన ఫిర్యాదులు వినతుల్లోని సమాచారానికి అనుగుణంగా సర్వే శాఖ చర్యలు చేపట్టిందన్నారు. జిల్లా వ్యాప్తంగా 22 మండలాల్లో 431 గ్రామ రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సదస్సులలో తాసిల్దార్లు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, వీఆర్వోలు, సర్వేయర్లు తదితరులు పాల్గొంటారన్నారు.

## ఘనంగా యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ క్రిస్మస్ వేడుకలు



**కాకినాడ రూరల్, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ రూరల్ వైద్యనగర్‌లో గల బెరాక చర్చిలో యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షుడు రెవ.డిజి.సామ్యూల్ సాగర్ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ క్రిస్మస్ వేడుల్లో బిషప్.సిహెచ్. సామ్యూల్ సుదర్శనం క్రిస్మస్ సందేశాన్ని అందించారు.ఈ క్రిస్మస్ వేడుకలకు ముఖ్య అతిథిగా కాకినాడ రూరల్ శాసన సభ్యులు పంతం వెంకటేశ్వరరావు (నానాజీ )హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పంతం నానాజీ మాట్లాడుతూ క్రైస్తవులకు అన్ని విధాలుగా కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు. క్రైస్తవుల సమస్యలు పరిష్కరించేందుకు తాను పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని ఎమ్మెల్యే అన్నారు.రానున్న క్రిస్మస్, నూతన సంవత్సర పర్వదినాలను క్రైస్తవులందరూ ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పంతం నానాజీ ని క్రైస్తవ సంఘాల ప్రతినిధులు దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ సమావేశంలో గౌరవ అధ్యక్షులు డా.జోసెఫ్ బెన్నీ,రెవ.డి.విక్టర్ సామ్యూల్, రెవ.పి. సురేంద్రకుమార్, డా.శీరం ఐజక్,జాన్ బెంజి, పిఎం.హెన్రీ,సిటిసి డైరెక్టర్ ఎంఎస్.విలియమ్స్, రెవ.డా.మిస్పా విజయ్ కుమార్, కాకినాడ మండలం అధ్యక్షులు, ఆయా సంఘాల ప్రతినిధులు పలువురు, ప్రముఖులు పాల్గొన్నారు.

## సర్వేలు త్వరితగతిన పూర్తి చేయాలి



**ఆలమూరు, విశ్వం వాయిస్ న్యూస్:** ప్రభుత్వ ఆదేశాలు మేరకు చేస్తున్న వివిధ రకాల సర్వేలు త్వరితగతిన పూర్తి చేయాలని ఎంపిడిఒ, ఇన్‌ఛార్జి డిఎల్‌పిఒ ఐ.రాజు ఆదేశించారు. మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం మండల పరిషత్ ఎఒ మెహర్ ప్రకాష్‌తో కలసి ఆయన సచివాలయ ఉద్యోగులకు సర్వేలపై అవగాహనా సదస్సు నిర్వహించారు. ఇందులో భాగంగా వివిధ పరిశ్రమలు, హౌస్ హెూల్డ్స్, భూముల సర్వే, యానిమల్ హస్బండ్రీ వంటి ప్రతి యాప్‌ను అనునిత్యం అప్డేట్ చేయాలన్నారు. అలాగే గ్రామాల వారీగా నిర్వహించాల్సిన సర్వే వెనుకబాటుతనంపై ఆరా తీశారు. దీనికి సంబంధించిన నియమాలు, నిబంధనలు, చట్టాల రూపకల్పన, నిర్వహణ తదితర అంశాలను వివరించారు. అలాగే మీ గ్రామ పరిధిలోని పరిశ్రమల స్థితి గతులను సమగ్ర సర్వే చేస్తూ ఆన్‌లైన్‌లో వివరాలు నమోదు చేయాలన్నారు. ఈ పరిశ్రమల ప్రాంతంలో నిరుద్యోగ యువతకు శిక్షణ ద్వారా ఉపాధి కల్పన, పరిశ్రమలు అభివృద్ధి చెందితే పంచాయతీలకు ఆదాయ వనరుగా కూడా సమకూరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ జూనియర్ అసిస్టెంట్ కె.సతీష్ మోహన్, టైపిస్టు మీరా సాహెబ్, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలు, సర్వేర్లు, తదితరులు పాల్గొన్నారు.

## హక్కులపై అవగాహన అవసరం

**ముమ్మిడివరం, విశ్వం వాయిస్ న్యూస్:** ప్రతి ఒక్కరూ హక్కులపై అవగాహన కలిగివుండటం ఎంతో అవసరమని సిఐ ఎం. మోహన కుమార్ పేర్కొన్నారు. నగర పంచాయతీ పరిధిలోని స్థానిక మహిళా స్త్రీ శక్తి భవనంలో ఇండియన్ సోషల్ ఇన్స్టిట్యూట్ (బెంగళూరు), కార్మెట్ సిస్టర్స్ ఆఫ్ థెరిస్సా (అమలాపురం) మరియు పీపుల్ సర్వీస్ ఆర్గనైజేషన్ (ముమ్మిడివరం)సంస్థలు సంయుక్త ఆధ్వర్యంలో మూడు రోజుల శిక్షణ కార్యక్రమం పీపుల్ సర్వీస్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కన్నిడి అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన మోహన్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుత తరుణంలో యువత సైబర్ క్రైమ్ బారిన పడుతున్నారని, వీటి బారిన పడకుండా ఉండాలంటే యువత తమ వ్యక్తిగత సమాచారాన్ని గోప్యంగా భద్రపరచుకోవలసిన అవశ్యకత ఉందని సూచించారు ఎంఇఒ రమణశ్రీ మాట్లాడుతూ ఆధునిక విద్యా వ్యవస్థలో వస్తున్న మార్పులను ఆకళింపు చేసుకోవాలన్నారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల ఐఎస్ఐ కోఆర్డినేటర్ కరుణా రావు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు వాటి అమలు తీరుతో పాటు విద్యా, వైద్యం, వినియోగదారుల చట్టం, బాలల హక్కులు మరియు మానవ హక్కులపై అవగాహన కల్పించి యువతలో చైతన్యం తీసుకు వచ్చేందుకు కృషి చేస్తున్నామన్నారు.

### కొత్తపేట ఎక్సైజ్ అధికారి
## కె.కాత్యాయని ఆధ్వర్యంలో దాడులు

### 239 మద్యం బాటిళ్లు (180 ఎం.ఎల్) స్వాధీనం చేసుకున్న అధికారులు



**కొత్తపేట, పి.గన్నవరం విశ్వం వాయిస్ న్యూస్:** అంబేద్కర్ కోనసీమ జిల్లా పి.గన్నవరంలో అక్రమంగా నిర్వహిస్తున్న బెల్ట్ షాపుపై కొత్తపేట ఎక్సైజ్ అధికారి కె.కాత్యాయని ఆధ్వర్యంలో దాడులు చేశారు. 239 మద్యం బాటిళ్లు(180 ఎం. ఎల్) స్వాధీనం చేసుకున్న అధికారులు షాపు నిర్వాహకుడు మట్టపర్తి ఫణి కుమార్ అరెస్టు కేసు నమోదు చేసినట్లు కాత్యాయని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## అట్టహాసంగా ఆహ్వాన పత్రికలు

**కపిలేశ్వరపురం (కోనసీమ), విశ్వం వాయిస్ న్యూస్:** మండలంలోని మాచర జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఈనెల 7న పాఠశాలలో జరగనున్న తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సమావేశానికి ఆహ్వాన పత్రికలను ఆకర్షణీయంగా తయారు చేశారు. ఈ సమావేశానికి తమ తల్లిదండ్రులను ఆహ్వానించేందుకు స్వయంగా విద్యార్థులే ఈ పత్రికలను తీర్చిదిద్దారు. దీంతో పాఠశాలలో సందడి నెలకొంది. ఆహ్వాన పత్రికలను తయారుచేసిన విద్యార్థులను పాఠశాల హెచ్ఎం రమాదేవి, ఉపాధ్యాయ సిబ్బంది, అభినందించారు. ఈ ఆహ్వాన పత్రికలను విద్యార్థులే వారి తల్లిదండ్రులకు అందజేయనున్నట్లు వారు తెలిపారు.

## ఘనంగా కామ్రేడ్ గుర్రాల పరంజ్యోతి వర్ధంతి



**ఆలమూరు, విశ్వం వాయిస్ న్యూస్:** మండలంలోని బడుగువానిలంకలో పోరాటాల యోధుడు ఆదర్శ కమ్యూనిస్టు కామ్రేడ్ గుర్రాల పరంజ్యోతి 19వ వర్ధంతి కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించారు. అఖిల భారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో ఏఐకేఎంఎస్ నాయకుడు రంప జాను అధ్యక్షతన జరిగిన సమావేశంలో కామ్రేడ్ పరంజ్యోతి చిత్రపటానికి వక్తలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా హాజరైన అఖిలభారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ జే.సత్తిబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి పి.వెంకట్ నాయుడు తదితరులు మాట్లాడుతూ కామ్రేడ్ పరంజ్యోతి పీడిత ప్రజల పక్షాన అలుపెరగని పోరాటాలు సాగించారన్నారు. కార్మికుల కూలీ రేట్లు కోసం, భూ పంపిణీ కోసం దళితులపై దాడులు, దౌర్జన్యాలకు వ్యతిరేకంగా అనేక పోరాటాలు సాగించారన్నారు. పేద ప్రజల పట్ల ఎంతో గౌరవంతో మెలిగారని ద్వారపూడి, మండపేట ఏరియాలో యూనియన్ ఏర్పాటుకు కఋషి చేశారన్నారు. ఆలమూరు, బడుగువాని లంక, దుళ్ళ, ఏడిద, వీరవరం, రాజానగరం మండలంలోని నందరాడ, నరేంద్రపురం, పాతతుంగపాడు, కొత్త తుంగపాడు, శ్రీకఅష్ణపట్నం వంటి అనేక గ్రామాల్లో భూములు సాధించారన్నారు. ఒక నిబద్ధతగల విప్లవ కమ్యూనిస్టుగా పేరు పొందారన్నారు. అందుకే ఆయన్ని ఆదర్శంగా తీసుకుని ఆయన బాటలో పోరాటాలు ముమ్మరం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు కూలీ సంఘం నాయకులు తులూరి ప్రేమానందం, బుడుగు వెంకట్రావు, పొలుమాటి వెంకట్రావు, రేళంగి ఆదిలక్ష్మి, గరికిమిల్లు సుబ్బారావు, డబ్బా అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

## సర్వేలు త్వరితగతిన పూర్తి చేయాలి : ఎంపిడివో రాజు


**ఆలమూరు, విశ్వం వాయిస్ న్యూస్:** ప్రభుత్వ ఆదేశాలు మేరకు చేస్తున్న వివిధ రకాల సర్వేలు త్వరితగతిన పూర్తి చేయాలని ఎంపిడివో, ఇంచార్జ్ డిఎల్పిఓ ఐ.రాజు ఆదేశించారు. మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం మండల పరిషత్ ఏవో మెహర్ ప్రకాష్ తో కలసి ఆయన సచివాలయ ఉద్యోగులకు సర్వేలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఇందులో భాగంగా వివిధ పరిశ్రమలు, హౌస్ హౌల్డ్స్, భూముల సర్వే, యానిమల్ హస్బండ్రీ వంటి ప్రతి యాప్ ను అనునిత్యం అప్డేట్ చేయాలన్నారు. అలాగే గ్రామాల వారిగా జరగాల్సిన సర్వే వెనుకబాటుతనంపై ఆరా తీశారు. దీనికి సంబంధించిన నియమాలు, చట్టాల రూపకల్పన, నిర్వహణ తదితర అంశాలపై క్షుణ్ణంగా వివరించారు. అలాగే మీ గ్రామ పరిధిలోని పరిశ్రమల స్థితి గతులను సమగ్ర సర్వే చేస్తూ ఆన్లైన్లో వివరాలు నమోదు చేయాలన్నారు. పరిశ్రమలు అభివద్ధి చెందితే పంచాయతీలకు ఆదాయ వనరుగా కూడా సమకూరుతుందన్నారు.


# సమర్ధవంతంగా 'నాస్' పరీక్ష

### జిల్లాలో 2,391 మంది విద్యార్థుల హాజరు



**రాయవరం, విశ్వం వాయిస్ న్యూస్:** జిల్లా వ్యాప్తంగా బుధవారం నిర్వహించిన నేషనల్ ఎచీవ్‌మెంట్ సర్వే(నాస్) పరీక్ష సమర్ధవంగా నిర్వహించినట్లు సమగ్ర శిక్షా అకడమిక్ మానిటరింగ్ అధికారి పి.రాంబాబు తెలిపారు. రాయవరంలో నిర్వహిస్తున్న నాస్ పరీక్షా కేంద్రాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఏఎంవో రాంబాబు మాట్లాడుతూ విద్యార్థుల అభ్యసనా సామర్థ్యాలను అంచనా వేసేందుకు ఎన్‌సీఈఆర్‌టీ ఆధ్వర్యంలో నాస్ పరీక్ష నిర్వహించామన్నారు. జిల్లా వ్యాప్తంగా 104 ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో 3,6,9 తరగతులకు పరీక్షను నిర్వహించగా, 2,391 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారన్నారు. 3వ తరగతిలో 338 మంది బాలురు, 336 బాలికలు, 6వ తరగతిలో 396 బాలురు, 355 బాలికలు, 9వ తరగతిలో 543బాలురు, 464 మంది బాలికలు పరీక్షకు హాజరైనట్లు ఆయన తెలిపారు. మొత్తం 1,277 మంది బాలురు, 1,155 మంది బాలికలు నాస్ పరీక్షలో పాల్గొన్నట్లు ఆయన తెలిపారు. ప్రతి పరీక్షా కేంద్రానికి సీబీఎస్ఈ తరపున ఒక్కో అబ్జర్వర్ పర్యవేక్షణలో పరీక్ష నిర్వహణను పర్యవేక్షించారన్నారు. 104 పరీక్షా కేంద్రాల్లో 135 మంది ఫీల్డ్ ఇన్వెస్టిగేటర్లు పరీక్ష నిర్వహించినట్లు ఆయన తెలిపారు. పరీక్షను జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ షేక్ సలీం భాషా నేతృత్వంలో, డీసీఈబీ సెక్రటరీ బి.హనుమంతరావు, సీబీఎస్ఈ జిల్లా కోఆర్డినేటర్ లాల్సన్‌ల ఆధ్వర్యంలో నిర్వహించిన పరీక్ష ప్రశాంతంగా ముగిసినట్లు ఆయన తెలిపారు. సమగ్ర శిక్షా సెక్టోరల్ అధికారులు బీవీవీ సుబ్రహ్మణ్యం, డి.రమేష్‌బాబు, ఐఈ కోఆర్డినేటర్ ఎంవీవీ సత్యనారాయణ, ఆయా మండల విద్యా శాఖాధికారులు పరీక్షల నిర్వహణను పర్యవేక్షించినట్లు ఆయన తెలిపారు. రాయవరం, లొల్ల గ్రామాల్లోని శ్రీరామయ్య జెడ్పీ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ మెయిన్ ప్రాథమిక పాఠశాల, సాయితేజా విద్యానికేతన్, మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలను ఏఎంవో రాంబాబు, ఎంఈవోలు పి.రామలక్ష్మణ మూర్తి, వై.సూర్యనారాయణతో కలిసి పరిశీలించారు. పరీక్షల నిర్వహణలో ప్రధానోపాధ్యాయులు వీఎస్ సునీత, లచ్చిరెడ్డి వెంకటరమణ, కొవ్వూరి నాగిరెడ్డిలు పాల్గొన్నారు.



## శ్రీ ప్రతిభ విద్యాలయలో విద్యార్థులకు ఎస్సై లక్ష్మికాంతం అవగాహన సదస్సు

**సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి: ఎస్సై**

**ఏలేశ్వరం, విశ్వం వాయిస్ న్యూస్:** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం ధర్మవరం శ్రీ ప్రతిభ విద్యాలయలో జిల్లా ఎస్పి విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు ప్రత్తిపాడు ఎస్సై ఎస్.లక్ష్మి కాంతం 8,9,10 వ తరగతుల విద్యార్థిని విద్యార్థులకు డిజిటల్ అరెస్ట్,సైబర్ నేరాలు,ఆన్లైన్ మోసాలు,ఈవ్ టీజింగ్,రోడ్డు ప్రమాదాల నివారణ,దొంగతనాల నివారణ చర్యలు, చట్టాల మీద అవగాహన వంటి పలు అంశాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో శ్రీ ప్రతిభ విద్యాలయ అధినేత దాసం శేషారావు,ప్రధానోపాధ్యాయులు దాకే సత్యనారాయణ, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## చెక్ పోస్టులను ఆకస్మికంగా తనిఖీ చేసిన జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా

**కాకినాడ పోర్ట్, విశ్వం వాయిస్ న్యూస్ :** బుధవారం ఫోర్టు సమీపంలోని శక్తి గేట్ అండ్ బొంబే కాట చెక్ పోస్టులను జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చిన ప్రతి లారీల్లో ఉన్న సరుకును తనిఖీ చేసి పంపించాలని ఆయన సిబ్బందిని ఆదేశించారు. ఈ తనిఖీలో ఎన్ని లారీలు వెళ్లినవి, ఏమేమి సరుకు వెళ్లినది. లారీలో ఎంత సరుకు వెళ్ళినది తదితర వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. రిజిస్టర్లను తనిఖీ చేశారు.



## సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి రూ.5,000 జ్యోతుల కానుక



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడజిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరంలోని శ్రీ వల్లీ, దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి 14వ వార్షికోత్సవ షష్ఠి ఉత్సవాలకు జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి, సాయిప్రియ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు జ్యోతుల శ్రీనివాసు రూ. 5,000 లను కానుకగా సమర్పించారు. 14వ వార్షికోత్సవం సందర్భంగా సుబ్రహ్మణ్య స్వామిని, ఆలయ ప్రాంగణంలోని సరస్వతిదేవి, అంజనేయ స్వామిని బుధవారం శ్రీనివాస్ దర్శించుకుని, 10వ సప్తాహ ఉత్సవ భజన కార్యక్రమంలో పాల్గొని తీర్థప్రసాదాలను స్వీకరించారు. షష్ఠి ఉత్సవాల సందర్భంగా నిర్వహించబోయే అన్న సంతర్పణకు తన వంతు కానుకగా నగదును అందజేశారు. అనంతరం ఆలయ వ్యవస్థాపకులు దాసరి లోవరాజుకు పూల మాల వేసి శాలువాను కప్పి ఘనంగా సన్మానించి, సాయిప్రియ సేవాసమితి జ్ఞాపికను శ్రీనివాసు బహూకరించారు. ఈ సందర్భంగా జ్యోతుల శ్రీనివాసు మాట్లాడుతూ శంఖవరం గ్రామం ఆధ్యాత్మికంగా చాలా అభివృద్ధి చెందిన గ్రామమని, శ్రీవల్లీ, దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో నేటికి 14 సంవత్సరాలుగా ఉత్సవాలు ఇంత ఘనంగా నిర్వహించడంలో దాసరి లోవరాజు ప్రోత్సాహం, కృషి ఎంతో ఉన్నదని, ఆయన సేవలను జ్యోతుల శ్రీనివాసు కొనియాడారు. జ్యోతుల శ్రీనివాసును కూడా దాసరి లోవరాజు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా టెలీ కమ్యూనికేషన్స్ సలహా మండలి సభ్యులు మేకల కృష్ణ, దుర్గాడ గ్రామ జిల్లా పరిషత్ మాజీ చెర్మన్ కందా శ్రీనివాస్, సాయిప్రియ సేవాసమితి కోశాధికారి పేకేటి వెంకటరమణ, జ్యోతుల సీతారాంబాబు, వెలుగుల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## వైద్యశాస్త్రంలో అత్యంత కీలకమైన ప్లాస్టిక్ సర్జరీపై వర్క్ షాప్ నిర్వహిస్తున్న సీనియర్ వైద్యనిపుణుల బృందం

**జిజిహెచ్ సూపర్డెంట్ లావణ్యకుమారి**



**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** వైద్యశాస్త్రంలో అత్యంత కీలకమైన ప్లాస్టిక్ సర్జరీ విభాగంలో అధునాతన శాస్త్ర చికిత్సలకు అవసరమయ్యే విధంగా ప్లాస్టిక్ సర్జరీ విభాగంలో నిపుణులైన వైద్యులకు ఒక్కరోజు వర్క్ షాప్ నిర్వహిస్తున్నట్లు ప్లాస్టిక్ సర్జరీ విభాగం సీనియర్ వైద్యులు డాక్టర్ కృష్ణారావు వెల్లడించారు. బుధవారం స్థానిక జిజిహెచ్ కాన్ఫరెన్స్ హాల్ నందు ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో సూపరిండెంట్ డాక్టర్ ఎస్ లావణ్య కుమారి అధ్యక్షతన ఈ మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మానవ జన్మకు పరిపూర్ణమైన మానవ శరీరాన్ని ఆకృతిని వివిధ ప్రమాదాల మూలంగా చర్మంపై కలిగిన నష్టాన్ని ఈ ప్లాస్టిక్ సర్జరీ ద్వారా తిరిగి పూర్వ ఆకారాన్ని సంతరించుకునేందుకు ఈ ప్లాస్టిక్ సర్జరీ ఇవే భాగం కీలకమైన సేవలు అందిస్తుందని తెలిపారు. మారుతున్న ఆధునిక కాలంలో పెరుగుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుని వేగవంతమైన వైద్య సేవలు వైద్య రంగంలో ఆవిష్కరించబడ్డాయని వాటిని అందిపుచ్చుకుని నేటి తరం వైద్యులు రోగులకు విశేష సేవలు అందించేందుకు ఆస్కారం ఉంటుందని ఆమె తెలిపారు. దేశవ్యాప్తంగా ప్లాస్టిక్ సర్జరీకి విభాగంలో విశేష అనుభవం కలిగిన సుమారు 250 మంది వైద్య నిపుణులు మూడు రోజులు పాటు జరిగే కార్యక్రమాలకు హాజరు కానున్నట్లు ఆమె తెలిపారు. డిసెంబర్ 5 6 7 తేదీలలో స్థానిక ఆవరణలో ఉన్న ఫ్యాబిన్ కన్వెన్షన్ లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్లాస్టిక్ సర్జరీ విభాగం వైద్యులు కృష్ణారావు మాట్లాడుతూ ఇటీవల కాలంగా కాస్మోటిక్ సర్జరీ తో ప్లాస్టిక్ సర్జరీ నీ పోల్చడం సరికాదన్నారు. కాస్మెటిక్ సర్జరీ కంటే వెయ్యి రెట్లు ఎక్కువ ప్లాస్టిక్ సర్జరీ ప్రాధాన్యత కలిగి ఉందని తెలిపారు. ఈ ప్లాస్టిక్ సర్జరీ ద్వారా గ్రామీణ ప్రాంత రైతుల్లో సంభవించే విద్యుత్ అగ్ని ప్రమాదాల కారణంగా శరీర ఆకృతి మారిన వ్యక్తులకు ప్రాక్టీస్ సర్జరీ విభాగం ద్వారా అందించే శాస్త్ర చికిత్సలో తిరిగి యధావిధిగా పూర్వ నేపథంలో శరీరా ఆకృతిని తిరిగి పొందచ్చని తెలిపారు. తల భాగం నుండి అరికాలు వరకు చర్మంపై కలిగిన నష్టాన్ని తిరిగి ప్లాస్టిక్ సర్జరీ ద్వారా పొందవచ్చని ఇందుకు అవసరమైన అవగాహన, శాస్త్ర సాంకేతిక విధానాన్ని అధునాతన వైద్య పరిజ్ఞానం సంపాదించేందుకు ఇటువంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం శుభ పరిణామం అని తెలిపారు. మూడు రోజులు పాటు నిర్వహించే ఈ కార్యక్రమాలకు డి ఎం ఈ, రంగరాయ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ డివి ఎల్ నరసింహ, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ విష్ణువర్ధన్, కాకినాడ జిజిహెచ్ సూపర్ ఇండియన్ ఎస్ లావణ్య కుమారి, ఫోరెన్సిక్ విభాగ అధిపతి డాక్టర్ ఉమామహేశ్వరరావు, వివిధ శాఖల విభాగ అధిపతులు తమ సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ ప్లాస్టిక్ సర్జరీ వైద్య నిపుణులు డాక్టర్ విష్ణు, జిజిహెచ్ ప్లాస్టిక్ సర్జరీ విభాగ వైద్యులు పాల్గొన్నారు.

## చింతూరు మండల సిపిఎం పార్టీ కార్యదర్శిగా పల్లపు వెంకట్



**చింతూరు డివిజన్, విశ్వం వాయిస్ న్యూస్:** సిపిఎం పార్టీ చింతూరు మండల 9వ మహా సభ మూడో తేదీన కల్లేరు గ్రామంలో జరిగింది. అత్యంత ఉత్సావంతంగా జరిగిన మహా సభలో చింతూరు మండల నూతన కార్యదర్శిగా పల్లపు వెంకట్ ని మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. వెంకట్‌తో పాటుగా మరో నలుగురు కార్యదర్శివర్గ సభ్యులుగా సీసం సురేష్, మల్లం సుబ్బమ్మ, మోట్టుమ్ రాజయ్య, పోడియం లక్ష్మణ్ మహాసభ ఎన్నుకోవడం జరిగింది. మొత్తంగా 15 మందితో నూతన కమిటీని మహాసభ ఎన్నుకోవడం జరిగింది. విద్యార్థి దశ లో విద్యార్థి ఉద్యమం నుండి చురుకుగా ఉన్న వెంకట్ ప్రస్తుతము కార్మిక వర్గ నాయకుడిగా జిల్లా స్థాయిలో పని చేస్తున్నారు. సిపిఎం పార్టీకి గతం నుండి ప్రాధాన్యత కలిగినటువంటి మండలం చింతూరు మండలం. అనేక మంది అమరవీరులను కోల్పోయి ఇప్పటికీ మండలంలో ఒక మంచి స్థానం సిపిఎం పార్టీకే ఉంది. ఇటువంటి మండలానికి వెంకట్ ని మహాసభ కార్యదర్శి గా ఎన్నుకోవడం జరిగింది. కమిటీ సభ్యులుగా ఎర్రంశెట్టి శ్రీనివాస్, మొర్రం రంగమ్మ,సవలం కన్నయ్య,వేక రాజ్ కుమార్, మడకం చిన్నయ్య, మడకం రమేష్, చింతా రాంబాబు, పట్రా రమేష్, కారం నాగేష్, కారం సుబ్బారావు లను మహాసభ ఎన్నుకుంది. పోలవరం నిర్వాసితులకు మెరుగైన పరిహారం పునరావాసం త్వరగా చెల్లించాలని, జీవో నెంబరు 3ని ప్రభుత్వం పునరుద్ధరించాలని, గిరిజనులు సాగు చేసుకుంటున్న పోడు భూములకు హక్కు పత్రాలు ఇవ్వాలని, గ్రామాల్లో రోడ్లు మంచినీరు కరెంటు తదితర మౌలిక సౌకర్యాలు కల్పించాలని, డిగ్రీ కళాశాల భవనాన్ని త్వరగా పూర్తిచేయాలని, తత్తరంశాలపై మహాసభ తీర్మానం చేయడం జరిగింది

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల అభ్యర్థులతో సమావేశం నిర్వహించిన అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి జె,వెంకట్రావు



**కాకినాడ కలెక్టరేట్, విశ్వం వాయిస్ న్యూస్ :** ఉమ్మడి తూర్పు- పశ్చిమగోదావరి జిల్లాల ఉపాధ్యాయ నియోజకవర్గ ఎన్నిక సంబంధించి బుధవారం కాకినాడ కలెక్టరేట్ లో అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, కాకినాడ జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకట్రావు .. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోటీలో నిలిచిన అభ్యర్థులతో సమావేశం నిర్వహించారు. డిసెంబర్ 5, గురువారం జరిగే పోలింగ్ ప్రక్రియ అంతా సజావుగా జరిగేందుకు అభ్యర్థులు సహకరించాలని ఆయన కోరారు. పోలింగ్ ప్రక్రియకు సంబంధించి అధికారి యంత్రాంగం చేసిన ఏర్పాట్లను, సూచనలను ఏఆర్వో వెంకటరావు అభ్యర్థులకు ఈ సందర్భంగా వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి తూర్పు- పశ్చిమ గోదావరి జిల్లాల ఉపాధ్యాయు ఎమ్మెల్సీ పోలింగ్ సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందన్నారు. గురువారం ఉదయం 8:00 గంటల నుంచి సాయంత్రం 04:00 గంటల వరకు జరిగే పోలింగ్ ప్రక్రియలో 16, 737 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకొనున్నారని ఇందుకు 116 పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేశామని ఆయన వివరించారు. మంగళవారం సాయంత్రంతో అభ్యర్థులు ప్రచారం చేసుకోవడం ముగిసిందన్నారు. ఉమ్మడి తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి జిల్లాల రెవిన్యూ డివిజన్ల పరిధిలో ఏర్పాటుచేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల వద్ద నేడు ఉదయం 9:00 గంటల నుంచి పోలింగ్ సిబ్బందికి సామాగ్రి పంపిణీ ప్రారంభమైయిందన్నారు. పోలింగ్ ముగిసిన అనంతరం కాకినాడ జేఎన్టీయూ డా.బీఆర్.అంబేద్కర్ సెంట్రల్ లైబ్రరీ ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూములో అభ్యర్థుల సమక్షంలో బ్యాలెట్ బాక్సులకు సీలు వేసి, భద్రపరచడం జరుగుతుందని ఆయన తెలిపారు. పోటీలో నిలిచిన ఐదుగురు అభ్యర్థులకు ఇప్పటికే గుర్తింపు కార్డులు అందించమన్నారు. అదేవిధంగా డిసెంబర్ 9న జరిగే కౌంటింగ్ ప్రక్రియకు సంబంధించిన కౌంటింగ్ ఏజెంట్ల వివరాలు 7వ తేదీలోపు సమర్పించాలని ఏఆర్వో వెంకటరావు అభ్యర్థులకు సూచించారు. సమావేశంలో అభ్యర్థులు గంధం నారాయణరావు, కవల నాగేశ్వరరావు, పులుగు దీపక్, నామన వెంకటలక్ష్మి, బొర్రా గోపి మూర్తి తరఫున సాధారణ ఏజెంట్ పలివెల వీరబాబు, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి డీడీ డీ.నాగార్జున, కలెక్టరేట్ ఎన్నికల విభాగం ఉప తహసీల్దార్ ఎం.జగన్నాథం ఇతర ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సుబ్రహ్మణ్య షష్ఠి ఉత్సవాలకు అంకురార్పణ




**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్:** స్వస్తిశ్రీ చాంద్రమాన శ్రీక్రోధి నామ సంవత్సర మార్గశిర శుద్ధ షష్ఠి స్థిరవారం నుండి చతుర్థశి ఆదివారం 7 నుండి 15 వరకు నిర్వహించే స్వయంభు శ్రీవల్లి, దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరస్వామి దివ్య కళ్యాణ మహోత్సవాలకు బుధవారం ఎక్కడికక్కడ అంకురార్పణలు జరిగాయి. ఈ పరంపరలో కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం కత్తిపూడిలోని పంతం వారి కొత్త కొత్తూరు వీధిలో వేంచేసియున్న శ్రీకార్తికేయని షష్ఠి ఉత్సవాలకు ఉదయం పందిరి రాటను ప్రతిష్టించి శ్రీకారం చుట్టారు. త్రిలోకాధిపతి విఘ్న నాయకుడు విఘ్నేశ్వరునికి ఆలయ పురోహితులు వేమకోటి సత్యనారాయణ శర్మ, త్రినాధశర్మలు ప్రత్యేక పూజలను నిర్వహించారు. పలువురు భక్తులు సద్భక్తితో ఈ పందిరి రాట ప్రతిష్టలో భాగస్వాములై తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. స్థిరవారం 7 తేదీన ఉదయం 10.40 గంటలకు ధనిష్ఠా నక్షత్ర యుక్త ధనుర్ లగ్నంలో కత్తిపూడి భక్తులు జీలకర్ర చందు, సువర్ణ దంపతులు పెండ్లి పెద్దలుగా శ్రీస్వామి, అమ్మ వార్ల దివ్య కళ్యాణ మహోత్సవానికి అత్యంత వైభవంగా నిర్వహించ నున్నారు. వరుసగా 9 రోజుల పాటు ఉత్సవాలను నిర్వహిస్తారు. పలువురు ప్రముఖులు భాగస్వామ్యం కానున్న ఈ కల్యాణ ఉత్సవాల రోజు వారీ కార్యక్రమాల్లో భారీ బాణసంచా కాల్చడం చెప్పుకోతగ్గది. ఈ కార్యక్రమంలో వేణుమాధవ్ స్వామి ఆలయ చైర్మన్ కేలంగి నూకరాజు, ఎంపీటీసీ సభ్యులు జీలకర్ర విష్ణు, కమిటీ సభ్యులు మాదేపల్లి మహేష్, జీలకర్ర త్రిమూర్తులు, జీలకర్ర లక్ష్మణరావు, కేలంగి సతీష్, కోటిలింక రాంబాబు, ఒరుగంటి పెద్ద కాపు, గ్రామస్తులు జీలకర్ర కన్నయ్య, పాము బాబులు, జీలకర్ర చందు, ఒరుగంటి శివ గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా గంటసాల జయంతి వేడుక



**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** కీర్తి శేషులు గంటసాల వెంకటేశ్వరరావు జయంతి ని బుధవారం స్థానిక బాలా త్రిపుర సుందరి అమ్మ వారి ఆలయం ఎదుట గల ఆయన కాంస్య విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు ఈ జయంతి వేడుకల్లో రూరల్ ఎమ్మెల్యే పంతం వెంకటేశ్వర రావు (నానాజీ), ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ నారాయణరావు, మాజీ మంత్రి చిక్కాల రామచంద్ర రావు, ముఖ్య అతిథులుగా పాల్గొని ఘంటసాల పాడిన పాటలు ఆయన పాడిన నమో వెంకటేశ అనే పాట ఎప్పటికీ స్థిర స్థాయిగా ఉంటుందని అలాగే ఆయన ప్రాంతాల గురించి వారి భావోద్వేగాలపై పాడిన పాటలు వచ్చే తరానికి కి కూడా ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు అలాగే ఘంటసాల కోడలు కృష్ణ కుమారి, వాసిరెడ్డి ఏసుదాసు మాట్లాడుతూ కన్న తండ్రినే మరిచిపోతున్న ఈ రోజుల్లో ఘంటసాల ను గుర్తుంచుకొని ఆయన జయంతిని ఇంత ఘనంగా నిర్వహించిన అల్లూరి సీతారామరాజు కళా పరిషత్ అధ్యక్షుడు పంపన దయానంద బాబు వారి సహ చరుల్ని అభినందించారు, ఈ జయంతి వేడుకల్లో,కర్రి బామిరెడ్డి, కర్రి అత్యుత రామిరెడ్డి, గ్రంధి రాజా, బదుగు బాబి, ఉంగరాల వెంకటేశ్వరరావు, జంక్షన్ బాబ్జి, సిరంగు శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరగాళ్ల సరికొత్త హ్యాకింగ్ స్కాం



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్:** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం మండల కేంద్రం శంఖవరం గ్రామానికి చెందిన ఒక సివి ల్ కాంట్రాక్టర్ తన వ్యాపారం నిమిత్తం సిమెంట్ లోడ్ కోసం ఆన్లైన్లో సెర్చ్ చేయగా సైబర్ నేరగాళ్లు దానిని అదునుగా భావించి సదరు వ్యాపారస్తుడిని ట్రాప్ చేసి అతనికి తక్కువ ధరకే సిమెంట్ విక్రయిస్తామని నమ్మించి సదరు కాంట్రాక్టర్ వద్ద నుండి రూ. 5,20,000 రూపాయలు కాజేసారు. కాంట్రాక్టర్ ఫిర్యాదుపై అన్నవరం పోలీసులు 348/2024 యు, 61(2), 318(4), 340(2) భారత న్యాయ సంహిత సెక్షన్ 66 (డి) ఐటి చట్టం కింద 2000 గా కేసు నమోదు చేసారు. కావున అటువంటి సైబర్ నేరగాళ్ల ట్రాప్ లో పడవద్దు, సైబర్ నేరగాళ్ల హ్యాకింగ్ పట్ల అవగాహన కలిగి అప్రమత్తంగా ఉండాలని పౌరులను పోలీసులు కోరుతున్నారు.

## కూనవరం మండలం అంతట స్వల్పంగా భూప్రకంపనలు

**పలుచోట్ల కంపించిన భూమి**

**కూనవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా, కూనవరం మండలంలో పలు గ్రామాలలో బుధవారం ఉదయం 7: 27 నిమిషాలకు పలుచోట్ల భూ ప్రకంపనలు సంభవించాయి. అయితే ఈ భూకంప తీవ్రత రెండు తెలుగు రాష్ట్రాల లో పలు ప్రాంతాలలో సంభవించింది. ఎక్కువగా తెలంగాణ రాష్ట్రం ములుగు జిల్లా వద్ద ఈ భూకంప తీవ్రత కేంద్రీకృతమై ఉందని తెలియజేశారు. ఈ భూకంప తీవ్రత స్వల్పంగా ఉండడం వల్ల ప్రాణహాని గాని ఆస్తి నష్టం గానీ జరగలేదు. ఈ భూకంప తీవ్రత రెండు మూడు సెకండ్లు మాత్రమే కనిపిం చింది. మండల ప్రజలందరూ భయాం దోళనకు గురైనారు . గృహాలకు బీటలు బారినవి. మండల అధికారులు ఈ విషయం గురించి మాట్లాడుతూ ప్రజలెవరూ భయపడవద్దని ఈ భూకంప తీవ్రత స్వల్పంగానే ఉందని ఆందోళన చెందవలసిన అవసరం లేదని తెలియజేశారు.



## చింతూరులో స్వల్పంగా భూప్రకంపనలు

**పలుచోట్ల కంపించిన భూమి**

**చింతూరు డివిజన్, విశ్వం వాయిస్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా, చింతూరు మండలంలో పలు గ్రామాలలో బుధవారం ఉదయం 7: 27 నిమిషాలకు పలుచోట్ల భూ ప్రకంపనలు సంభవించాయి. అయితే ఈ భూకంప తీవ్రత రెండు తెలుగు రాష్ట్రాలలో పలు ప్రాంతాలలో సంభవించింది. చింతూరు, ఎర్రంపేట, చట్టి పలు ప్రాంతాల్లోఎక్కువగా కంపించిన భూమి అది కూడా 4నుండి 5 సెకండ్లు భూమి కంపించింది అలాగే తెలంగాణ రాష్ట్రం ములుగు జిల్లా వద్ద ఈ భూకంప తీవ్రత కేంద్రీకృతమై ఉందని తెలియజేశారు. ఈ భూకంప తీవ్రత స్వల్పంగా ఉండడం వల్ల ప్రాణహాని గాని ఆస్తి నష్టం గానీ జరగలేదు. ఈ భూకంప తీవ్రత రెండు మూడు సెకండ్లు మాత్రమే కనిపించింది. మండల ప్రజలందరూ భయాందోళన కు గురైనారు . గృహాలకు బీటలు బారినవి. మండల అధికారులు ఈ విషయం గురించి మాట్లాడుతూ ప్రజలెవరూ భయపడవద్దని ఈ భూకంప తీవ్రత స్వల్పంగానే ఉందని ఆందోళన చెందవలసిన అవసరం లేదని తెలియజేశారు.





## చంద్రబాబు ప్రోగ్రాం కోఆర్డినేటర్ గా పెందుర్తి

### - పెందుర్తి వర్గీయల్లో వెల్లువిరిసిన ఆనందం.

**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రోగ్రాం కోఆర్డినేటర్ గా రాజానగరం నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు పెందుర్తి వెంకటేష్ ను నియమిస్తూ ప్రభుత్వ కార్యదర్శి ఎస్ సురేష్ కుమార్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. బుధవారం ప్రభుత్వ కార్యదర్శి సురేష్ కుమార్ చంద్రబాబు ప్రోగ్రాం కోఆర్డినేటర్ గా పెందుర్తి వెంకటేష్ ను నియమిస్తూ ఆదేశాలు జారీ చేయడంతో పాటు వెంకటేష్ కు క్యాబినెట్ హెూదా కల్పించారు. రాజానగరం నియోజకవర్గంలో తెలుగు తమ్ముళ్లు, ఎన్డీఏ కూటమి నాయకులు తదితరులు పెందుర్తికి అభినందనలు తెలియజేశారు. నియోజకవర్గంలో వెంకటేష్ వర్గీయులలో ఆనందం వెల్లివిరిసింది. వెంకటేష్ ఎన్నికల ముందు నుండి చంద్రబాబు నాయుడు ప్రోగ్రాం కన్వీనర్ గా వ్యవహరించిన విషయం అందరికీ తెలిసిందే.




## మూడువేల కేజీల పిడిఎస్ బియ్యం పట్టివేత

### ఎస్సై శ్యామ్ సుందర్

**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:** వ్యానుపై అక్రమంగా తరలిస్తున్న మూడువేల కేజీల పిడిఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు కోరుకొండ ఎస్సై శ్యామ్ సుందర్ తెలిపారు. ఆయన కథనం ప్రకారం మంగళవారం రాత్రి తమకు అందిన సమాచారం ప్రకారం శ్రీరంగపట్నం నుండి కోరుకొండకు వ్యానుపై మూడువేల కేజీల పిడిఎస్ బియ్యాన్ని తరలిస్తుండగా వ్యాన్ అదుపులోకి తీసుకొని బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు. వ్యానుతో పాటు ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నామన్నారు.
వాటి విలువ సుమారు లక్ష 38వేల రూపాయలు ఉంటుందన్నారు. కేసు నమోదు చేసి సివిల్ సప్లై అధికారులకు తెలియజేశామన్నారు.



# మధురపూడి నుంచి ముంబై నేరుగా విమానయానం

- -తొలి సర్వీస్ 120 మంది ప్రయాణికులతో రా.7.15 కు ముంబైకు.
- -డిసెంబర్ 12 నుంచి న్యూఢిల్లీ కి నేరుగా విమాన సర్వీస్.
- -ఎయిర్పోర్ట్ డైరక్టర్ జ్ఞానేశ్వర




**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:**
మొట్ట మొదటి సారిగా రాజమండ్రి విమానాశ్రయం నుండి ముంబైకి ఎయిర్ బస్ ఆపరేషన్స్ మొదలు అయినట్లు రాజమండ్రి విమానాశ్రయం ఎయిర్పోర్ట్ డైరెక్టర్ ఎస్ జ్ఞానేశ్వరరావు తెలిపారు. సాయంత్రం 6గంటలకి మధురపూడి విమానాశ్రయం నుంచి ముంబై విమాన సర్వీస్ ను ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఎయిర్పోర్ట్ డైరెక్టర్ ఎస్ జ్ఞానేశ్వరరావు మాట్లాడుతూ 01.12.2024 న సాయంత్రం ముంబై నుండి రాజమండ్రి, రాజమండ్రి నుండి ముంబై ఎయిర్ బస్ బయలుదేరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి స్థానిక అధికారులు, ప్రజా ప్రతినిధుల సమక్షంలో నిర్వహించడం జరిగింది. నేరుగా ముంబైకు వెళ్లాప్రయాణికులకు ఇండిగో విమాన సర్వీస్ లు రాజమండ్రీ (మధురపూడి) విమానాశ్రయం నుంచి అందుబాటులోకి వచ్చాయన్నారు. ముంబై నుంచి రాజమండ్రీ, రాజమండ్రీ నుంచి ముంబైకు నేరుగా ఇండిగో విమాన సర్వీసులు నేటి నుంచి అందుబాటులోకి తీసుకుని రావడం జరిగిందన్నారు. తొలి సర్వీస్ ఆదివారం సాయంత్రం "6 ఈ 582" ముంబై నుంచి రాజమండ్రికి ముంబైలో సా. 4.50 కు బయలుదేరి రాజమండ్రికి సా. 6.45 కు చేరుకుంటుందని తెలిపారు. అనంతరం "6 ఈ 583 "రాజమండ్రి నుంచి ముంబై" కు రాజమండ్రిలో రా. 7.15 కు బయలుదేరి ముంబై కు రా. 9.05 కు చేరుకోనున్నట్లు తెలిపారు. మొత్తం ఇరునగరాల మధ్య ప్రయాణ ఒక గంట 50 నిమిషాల వ్యవధి పడుతుందని ఎయిర్పోర్ట్ డైరెక్టర్ ఎస్ జ్ఞానేశ్వరరావు అన్నారు. ముంబై నుంచి 172 మంది ప్రయాణీకులతో రాజమండ్రికి రావడం జరిగిందన్నారు. అదే విధంగా తొలి సర్వీస్ రాజమండ్రి నుంచి ముంబైకు 120 మంది ప్రయాణించడం జరిగిందని తెలిపారు. ముంబై నుంచి రాజమండ్రి విమానాశ్రయానికి చేరుకున్న ఇండిగో విమానానికి పైపుల ద్వారా నీటిని వెదజల్లి ఘనంగా స్వాగతం పలికారు. డిసెంబర్ 12న న్యూఢిల్లీ నుంచి రాజమండ్రికి నేరుగా" 6 ఈ 364 " ఇండిగో విమాన సర్వీస్ ఉదయం 7.30 గంటలకు బయలు దేరి రాజమండ్రీ కి ఉదయం 9.45 కు చేరుకుంటుందన్నారు. డిసెంబర్ 12 ఉదయం 10.30 కు రాజమండ్రి నుంచి బయలుదేరి న్యూఢిల్లీకి మ. 1.00 గంటకి చేరుకుంటుందని తెలిపారు. న్యూఢిల్లీ - రాజమండ్రి మధ్య ప్రయాణ సమయం రెండుగంటల 15 నిమిషాలు పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, విమానాశ్రయ సిబ్బంది పాల్గొన్నారు.

## క్వారీ గోతుల్లో పడి
# ఇంకెన్ని ప్రాణాలు పోవాలి

- బర్రే కొండబాబు
- హైకోర్టు ఆదేశాలు ఉన్నా అధికారులు, క్వారీ యజమానులు గోతులు పూడ్చడం లేదు..
- పేద ప్రజలు నివసించే ప్రాంతం అంటే అంత చిన్నచూపా?
- ప్రభుత్వాలు,అధికారులు మారినా సమస్య తీరడంలేదు
- మళ్ళీ ఆందోళన చేపడతాం
- ప్రభుత్వ ఆసుపత్రివద్ద మృతుడి కుటుంబానికి బర్రే కొండబాబు పరామర్శ
- మైన్స్ ఎ.డి.ఆఫీసువద్ద ఆందోళన




**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:**
రాజమండ్రి స్థానిక సింహాచల నగర్,సుబ్బారావు నగర్ పరిధిలోని క్వారీ లోతుల్లో పొడి ఇంకెన్ని ప్రాణాలు పోవాలని నగరపాలక సంస్థ స్టాండింగ్ కమిటీ మాజీ చైర్మన్ బర్రే కొండబాబు ప్రశ్నించారు. క్వారీ గోతుల్లోపడి మృతి చెందిన వ్యక్తి కుటుంబ సభ్యులను ప్రభుత్వాసుపత్రి బుధవారం ఆయన పరామర్శించారు. అనంతరం ఆయన మైన్స్ ఎ.డి.కార్యాలయానికి వెళ్ళి తీవ్ర నిరసన వ్యక్తం చేస్తూ ఆందోళన చేశారు. ఈ సందర్భంగా కొండబాబు మీడియాతో మాట్లాడుతూ క్వారీ గోతులు పూడ్చాలని తాను 2011 నుంచి పోరాటం చేస్తున్నానని, హైకోర్టు ఆదేశాలు జారీ చేసినా సంబంధిత అధికారులు, క్వారీ యజమానులు గోతులు పూడ్చేందుకు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని మండిపడ్డారు. కోర్టు ఆదేశాలను బేఖాతరు చేస్తున్నారని మండిపడ్డారు. తన న్యాయ పోరాటాన్ని ఏ శక్తులు అడ్డుకుంటున్నాయో అర్థం కావడం లేదన్నారు ప్రభుత్వాలు మారుతున్నాయి.
అధికారులు మారు తున్నారు. సమస్య మాత్రం అలాగే ఉంటోందని విచారం వ్యక్తంచేశారు. క్వారీగోతులు పూడ్పించాలని తాను గత సోమవారం కలెక్టర్, కమిషనర్ కు వినతిపత్రాలు సమర్పించి ఇంటికి వచ్చేసరికి క్వారీగోతుల్లో మరో శవం తేలిందని ఆవేదన చెందారు. ఎస్సీ బీసీ ఎస్టీ మైనారిటీ ప్రజలు ఎక్కువగా నివసించే ఈ ప్రాంతం అంటే అధికారులకు, ప్రభుత్వానికి, క్వారీ యజ మానులకు అంతచిన్న చూపా అని కొండబాబు నిలదీశారు. మైన్స్ ఎ.డి. ఆఫీసుకు వెళితే అక్కడ ఆయన లేకపోవడంతోబర్రే కొండబాబు మైన్స్ సూపరింటెండెంట్ కు సమస్య వివరించి వచ్చారు. కార్యక్రమంలో కె.వి.ఆర్, రవికుమార్, దడాల ప్రకాష్, దడాల దుర్గారావు, దొంతుమళ్ళ రాంకుమార్, గార గోపి, వల్లూరి మణికంఠ కుమార్, డి.చిన్నారెడ్డి, బోడపాటి వసంత కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రెవరెండ్ డాక్టర్ మల్లిపూడి నెల్సన్
# ఆదర్శనీయులు

### - ఘనంగా మల్లిపూడి నెల్సన్ మెమోరియల్ చర్చ్ 30 వ వార్షికోత్సవ వేడుకలు





**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:**
రెవరెండ్ డాక్టర్ మల్లిపూడి నెల్సన్ ఆదర్శ నీయుడని వక్తలు పేర్కొన్నారు. బుధవారం రాజమహేంద్రవరం బైపాస్ రోడ్ లోని మల్లిపూడి నెల్సన్ మెమోరియల్ చర్చి 30వ వార్షికోత్సవ వేడుకలు సంఘ కాపరి అభిషిక్తా ఆచార్య రెవరెండ్ మల్లిపూడి మార్టిన్ లూథర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రెవరెండ్ గడ్డం నెల్సన్ బాబు ,రెవరెండ్ ఐ. కమలాకర్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ అన్యులుగా పేదరికంతో జీవించే సిమెంట్రిపేట ప్రజలలో వెలుగులు నింపేందుకు సిమెంట్రీ పేటలో దేవాలయం నిర్మించారని పేర్కొన్నారు. చర్చి నిర్మాణంలో అనేక ఆటంకాలు ఇబ్బందులు ఎదురైనప్పటికీ మొక్కోవోని ధైర్యంతో ఆలయం నిర్మాణం పూర్తి చేసి ఎందరో ఆత్మలకు రక్షణ కల్పించారని పేర్కొన్నారు. నిరుపేద విద్యార్థులను ఉన్నత చదువులు చదివించిన ఘనత రెవరెండ్ డాక్టర్ మల్లిపూడి నెల్సన్ అయ్యగారికే దక్కుతుందని కొనియాడారు. ఈ సందర్భంగా బైబిల్ ట్రైనింగ్ లో శిక్షణ పొందిన పాస్టర్లకు సర్టిఫికెట్లు ప్రధానం చేశారు.
ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు వైరాల అప్పారావు, కొమ్ము దేవానందం, కొమ్ము యేసు రాజు, వైరాల రమణ, యార్లగడ్డ జాన్ సుందర్ రావు, సీనియర్ జర్నలిస్ట్ మారంపూడి సోమ రాజు,రాచర్ల శ్రీను, రాచర్ల మురళి, ఉడమల బాలు మహేంద్ర,వైరాల రమేష్, కొయ్యన చిన్ని, వైరాల రాజు, రాచర్ల సుధా, మామిడి సుజాత, ములపర్తి నాగమణి, కొమ్ము గంగారత్నం,కొమ్ము పాపా, యజ్జల లక్ష్మి, ఎలమంచిలి సురేష్, పోసుపో కళ్యాణ్, నెల్సన్ అయ్యగారి కుటుంబ సభ్యులు, సంఘ పెద్దలు మహిళా సంఘం నాయకులు యూత్ సంఘం సభ్యులు, సండే స్కూల్ పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా పోలింగు మెటీరియల్ తరలింపు


- - ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల సామాగ్రి పంపిణీనీ పరిశీలించిన కలక్టర్ ప్రశాంతి
- - పర్యవేక్షణా చేసిన సహాయ రిటర్నింగ్ అధికారి టి. సీతారామ మూర్తి , ఆర్డీవోలు ఆర్.కృష్ణ నాయక్ ,రాణి సుస్మిత
- - జిల్లా వ్యాప్తంగా 20పోలింగు కేంద్రాలు,
- - ఎనిమిది రూట్ల లో ప్రత్యేక బస్సుల్లో తరలివెళ్లిన పోలింగ్ సిబ్బంది, మెటీరియల్






**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:**
గురువారం ఉదయం 8 గంటల నుంచి సా 4 గంటల వరకు జరిగే పూర్వపు ఉమ్మడి తూర్పు పశ్చిమ గోదావరి జిల్లాల పరిధిలోని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఉప ఎన్నికల నిర్వహణా కోసం పోలింగ్ సిబ్బంది ఆయా పోలింగ్ కేంద్రాలకు తరలి వెళ్ళడం జరిగిందనీ జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి తెలియచేశారు. బుధవారం స్థానిక ఆర్ట్స్ కళాశాలలో డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించి, సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, ఉభయ గోదావరీ జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఉప ఎన్నికల పోలింగ్ నిర్వహించేందుకు పకడ్బందీగా ఏర్పాట్లు చెయ్యడం జరిగిందన్నారు. డిసెంబరు 5 గురువారం (బ్యాలెట్ పద్ధతిలో ఉదయం 8 నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ నిర్వహి స్తున్నట్లు , సంబంధిత అధికారులు, సిబ్బంది ఆయా పోలింగ్ కేంద్రాలకు తరలి వెళ్ళడం జరిగిందనీ తెలిపారు. పోలింగ్ ప్రక్రియ పూర్తి అయిన తదుపరి ఆయా పోలింగ్ సామాగ్రి ఆర్ట్స్ కళాశాలలో ఏర్పాటు చేసిన రిసీప్షన్ కేంద్రానికి తరలించి, బ్యాలెట్ బాక్సు, ఇతర పత్రలు భద్రపరచనున్నట్లు తెలిపారు. తదుపరి వాటిని అత్యంత భద్రత మధ్య కాకినాడ కు తరలిస్తామని తెలియ చేశారు. ఓట్ల లెక్కింపు డిసెంబర్ 9 వ తేదీన కాకినాడ లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సహాయ రిటర్నింగ్ అధికారి/ జిల్లా రెవిన్యూ అధికారి టి సీతా రామ మూర్తి వివరాలు తెలియ చేస్తూ, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఉప ఎన్నికల కోసం తూర్పుగోదావరి జిల్లాలో 20 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు. మొత్తం ఓటర్ల సంఖ్య..2904 మంది కాగా పురుషులు.. 1597 మంది, మహిళలు. 1307 మంది ఉన్నారన్నారు. ఆర్ట్స్ కళాశాలలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుంచి పోలింగ్ మెటీరియల్ తరలింపును, సిబ్బంది , ఇతర అనుబంధ విధులను ఆర్డీవో లు ఆర్ కృష్ణ నాయక్, రాణి సుస్మిత, అర్బన్ తహసిల్దార్ పాపారావు, ఎలక్షన్ సూపరింటెండెంట్ జి ఎల్ ఎస్ దేవి, డీటి శాస్త్రి ఇతర అధికారులు పర్యవేక్షణ చెయ్యడం జరిగింది.

**జిల్లా వ్యాప్తంగా 20 పోలింగ్ కేంద్రాల వివరాలు:**
రంగంపేట మండలం లో తాహసిల్దార్ కార్యాలయం గోకవరం మండలం మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయం, కోరుకొండలో మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంను, (మండల విద్యా వనరుల కేంద్రం, మీటింగ్ హాల్) సీతానగరంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయం రాజమహేంద్రవరం అర్బన్ లో తహశీల్దార్ కార్యాలయంలో స్టాఫ్ హాల్ తూర్పుగోదావరి వైపు, రాజమహేంద్రవరం అర్బన్ లో తహశీల్దార్ కార్యాలయం, స్టాఫ్ హాల్, పశ్చిమ వైపు, రాజమహేంద్రవరం రూరల్ బొప్పన సావిత్రమ్మ జిల్లా పరిషత్ హై స్కూల్ హుక్కుంపేట రాజానగరంలో మండల మహిళా సమాఖ్య , మీటింగ్ హాల్ కడియంలో మండల పరిషత్తు అభివృద్ధి అధికారి కార్యాలయం బిక్కవోలులో మండల పరిషత్తు అభివృద్ధి అధికారి కార్యాలయం .అనపర్తిలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయం. తాళ్లపూడిలో పరస పద్మ రాజారావు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గోపాలపురం మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం నల్లజర్ల మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల దేవరపల్లి మండల ప్రజా పరిషత్ ఎలిమెంటరీ స్కూల్ .చాగల్లులో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల. కొవ్వూరులో మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం .నిడదవోలులో ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ఉండ్రాజవరంలో తహశీల్దార్ కార్యాలయం వెనుక గన్నమన శేషగిరిరావు ద్వారకా భవనం పెరవలిలో మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో పోలింగ్ ఈ కేంద్రాలలో జరుగును.




## రాజమహేంద్రవరంలో భూ ప్రకంపనలు

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:**
తెలుగు రాష్ట్రాల్లో భూ ప్రకంపనలు కలకలం రేపాయి. బుధవారం 7.27 నిముషాలకు భూమి కంపించడంతో ప్రజలు భయాందోళనలకు గురయ్యారు. గోదావరి, కృష్ణా పరివాహక ప్రాంతాల్లోను విశాఖపట్నం వంటి ప్రాంతాల్లో స్వల్పంగా కొన్ని సెకన్ల పాటు భూకంపం రావడంతో ప్రజలు కొన్ని చోట్ల ఇళ్ళలో నుంచి బయటకు పరుగులు తీశారు..ఈ భూ కంపం రిక్టాలు స్కేలుపై 5.3 గా నమోదైంది. రాజమండ్రిలోని దాన వాయిపేట, తాడితోట, ఆర్యాపురం, టి.నగర్, శ్యామలా సెంటర్ తదితర ప్రాంతాల్లో స్వల్పంగా భూమి కంపిం చిందని స్థానికులు చెబుతున్నారు.
హైదరాబాదు, హనుమకొండ, ఖమ్మం, కొత్తగూడెం, మణుగూరు, గోదావరి ఖని, భూపాలపల్లి, భద్రాచలం, విజయవాడ, జగ్గయ్యపేట, నందిగామ, ఏలూరు, రాజమండ్రి, విశాఖపట్నం అక్కయ్య పాలెం, తిరువూరు, గంపల గూడెం, తదితర ప్రాంతాల్లో 4 సెకన్ల పాటు భూమి కంపించిందని ప్రజలు తెలిపారు. కొన్ని చోట్ల ప్రజలు ఇళ్ళు అపార్టుమెంట్ల నుంచి బయటకు పరుగులు తీశారు.







## రామచంద్రమూర్తి సంస్మరణ సభలో ఉద్యోగ సంఘ నాయకులు ఘన నివాళి

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:**
ఆంధ్ర పేపర్ మిల్లు సోడా రికవరీ సెక్షన్లో 38 సంవత్సరములు సుదీర్ఘకాలం వివిధ హెూదాలలో పనిచేసి పదవి విరమణ చేసిన చిన్నం రామచంద్రమూర్తి ఇటీవల స్వర్గస్తులైనారు. ఈ విషయం విధితమే,స్థానిక సైకిల్ కాలనీలోని ఆయన స్వగృహం నందు జరిగిన సంస్మరణ సభ కార్యక్రమం నందు పేపర్ మిల్లు విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు పాల్గొని రామచంద్రమూర్తి చిత్ర పటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు ఎస్ వి వి రెడ్డి మాట్లాడుతూ రామచంద్ర మూర్తి పేపర్ మిల్లులో సుమారు 38 సంవత్సరంలో అవిశ్రాంతముగా వివిధ హెూదాలలో పనిచేసి మిల్లు అభివృద్ధికి ఎంతో దోహదపడ్డారు. సౌమ్యుడుగా అన్ని వర్గాలలోను పేరు తెచ్చుకొని సంతోషంగా పదవీకాలం పూర్తి చేసుకొని ఇటీవల పదవీ విరమణ చేశారు.
ఇంత గొప్ప వ్యక్తి మరణం మనందరికీ తీరని లోటు అని చెప్పారు, రామ చంద్ర మూర్తి కుటుంబానికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని వారికి ఏ విధమైన సహాయ సహకారం కావలసిన ఎల్లప్పుడూ సిద్ధమని వారి కుటుంబ సభ్యులను ఓదార్పును తెలిపారు. ఈ సంస్కరణ కార్యక్రమంలో ఎంఆర్ఎల్ శర్మ, వీరభద్ర రావు, ఎన్ అప్పారావు, చంద్రశేఖర రెడ్డి, సంజీవరావు, రావ్ అండ్ రావ్ స్టూడియో అధినేత ఏపీ నారాయణరావు, ఈ సత్యనారాయణ, పి వి వి. సత్యనారాయణ, శర్మ, గోపాల్ రెడ్డి, తదితర ఉద్యోగులు పాల్గొన్నారు.





## సీఎంచంద్రబాబు ప్రోగ్రామ్స్ కోఆర్డినేటర్ గా
# పెందుర్తి వెంకటేష్ నియామకం
### - హర్షం వ్యక్తం చేసిన డా.ఖండవల్లి లక్ష్మి

**రాజానగరం, విశ్వంవాయిస్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీ.ఎం నారా చంద్రబాబు నాయుడు ప్రోగ్రామ్స్ కో ఆర్డినేటర్ గా నామినెటెడ్ పదవికి రాజానగరం మాజీ ఎమ్మెల్యే పెందుర్తి వెంకటేష్ నియామకంపై తెలుగుదేశం పార్టీ తూర్పుగోదావరి జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి, హ్యూమన్ రైట్స్ మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్.ఖండవెల్లి లక్ష్మి పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన స్వగృహంలో శాలువా కప్పి పూలా బొకేను అందజేసి పెందుర్తికి శుభాకాంక్షలు తెలిపారు.ఆమె వెంట తెలుగుదేశం పార్టీ మహిళ కార్యకర్తలు ఉన్నారు.



# ఎటు పోతోంది నేటి యువత!
### రాయచోటి లో కొత్తపల్లి ఉర్దూ స్కూల్ నందు 9 తరగతి విద్యార్థులు దాడి ఉపాధ్యాయుడు మృతి

**రాయచోటి , విశ్వంవాయిస్ న్యూస్:**
విద్యార్థుల మద్య జరుగుతున్న ఘర్షణ ఆపిన ఉపాధ్యాయుడు.ఇద్దరు అన్నదమ్ములు మరొక విద్యార్థి కలిసి ఇతర విద్యార్థుల మీద దౌర్జన్యం చేసిన సందర్భంలో వారిని అడ్డుకున్న ఉపాధ్యాయుడు దీంతో ఒక్కసారిగా ఉపాధ్యాయుడి పై ఆ ముగ్గురు పిడిగుద్దులతో చెస్ట్ మీద, ముఖం మీద దాడికి పాల్పడటంతో కళ్ళద్దాలు కూడా విరిగిపోయిన పరిస్థితులలో మిగిలిన విద్యార్థులు విడిపించగా తీవ్ర ఆవేదనలో ఒక్కసారిగా కుప్పకూలిపోయిన ఉపాధ్యాయుడు. వెంటనే ఆసుపత్రిలో చేర్చిన తోటి ఉపాధ్యాయులు.కాసేపటికే ప్రాణాలు కోల్పోయిన హృదయ విషాదకర, విచారకరమైన ఈ సంఘటనను ఏ విధంగా అర్థం చేసుకోవాలో ఉపాధ్యాయ సమాజం విశ్లేసించుకోవాలి.





### ఆదివాసి కమ్యూనిటీ భవనం ప్రారంభోత్సవంలో
# ఆదివాసి జేఏసీ నాయకులకు
### - ఆదివాసీల చైతన్య సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు సత్కారం





**దేవీపట్నం, విశ్వంవాయిస్ న్యూస్:** డిస్టిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ రాజమహేంద్రవరం, మండల న్యాయ సేవాధికార సంస్థ రంపచోడవరం,పారా లీగల్ వాలంటీర్, ఆదివాసి జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్ మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జిల్లా, రంపచోడవరం నియోజకవర్గం, అడ్డతీగల మండల కేంద్రంలో తహాసిల్దార్ కార్యాలయానికి సమీపంలో ఆదివాసీల చైతన్య సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు వెదుళ్ళ లచ్చిరెడ్డి మరియు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆదివాసి కమ్యూనిటీ భవనం ఘనంగా ప్రారం భించారన్నారు. ఐదవ షెడ్యూల్ ప్రాంతంలో ఆదివాసీల వారసత్వ సహజ సంపదలు పరిరక్షించబడాలంటే హక్కులు, చట్టాలు జీవోలు పటిష్టంగా అమలు కావాలంటే ఆదివాసీలకు స్వయం పాలిత రాష్ట్రం సాధించుకున్నప్పుడే ఆదివాసీల సహజ సంపదలు హక్కులు చట్టాలు జీవోలు పరిరక్షించబడ తాయన్నారు. ఆదివాసిల స్వయం పాలన రాష్ట్ర సాధన దిశగా ఉద్యమాలకు యువత సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ ఈ కార్యక్రమంలో ఆదివాసి జేఏసీ నాయకులకు శాలువాతో ఘనంగా సన్మానిం చారన్నారు. ఈ కార్యక్రమంలో డిస్టిక్ లీగల్ సర్వీసెస్ అథార్టీ రాజమహేంద్రవరం, మండల న్యాయ సేవాధికార సంస్థ రంపచోడవరం పారా లీగల్ వాలంటీరు, ఆదివాసి జేఏసీ రాష్ట్ర కార్యదర్శి కారం రామన్న దొర,యలగాడ నాగేశ్వరరావు, ఆదివాసి చైతన్య సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు వెదుళ్ల లచ్చిరెడ్డి, వంతు బాలకృష్ణ,గంపా నాగరాజు, ఈరోజు స్వప్న కుమారి,దండకారణ్య విమోచన సమితి కేంద్ర కమిటీ నాయకులు ఎస్. మాణిక్యం, దండకారణ్య ఉద్యోగ సమితి నాయకులు కూడా ఆనందరావు మరియు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### మధుమేహం,అధిక రక్తపోటుపై
# ప్రజలకు అవగాహన కల్పించాలి
### - అదనపు డీఎంహెచ్ఓ డా.ఎన్. వసుంధర,



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** జిల్లాలో వైద్య సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్లి కాన్సర్, మధుమేహం,అధిక రక్తపోటు గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా అదనపు వైద్యాధికారి డా.ఎన్.వసుంధర సూచించారు. బుధవారం స్థానిక లాలాచెరువు -1, దివాన్ చెరువు -2లోని హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్స్ ను జిల్లా అదనపు వైద్యాధికారి డా. ఎన్.వసుంధర,సందర్శించి. ఎన్ సి డి - సిడి-3.0 (ఎన్సిడి - సిడి 3.0) సర్వేపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఇంటికి వెళ్లి కాన్సర్, మధుమేహం, అధిక రక్తపోటు గురించి ప్రజలకు అవగాహనా కల్పించాలన్నారు. టీబీ ప్రేసమ్పటివ్ టెస్ట్ తక్కువగా నమోదు అవు తుండడం పట్ల సిబ్బందిని అలెర్ట్ చేసారు.లెప్రసి సస్పెక్ట్స్ గుర్తించి వారికి మందులు ఇవ్వాలని, హెచ్ఐవి పరీక్షలు పెంచాలని, బరువు తక్కువగా వున్నవారికి టీబీ టెస్ట్ చేయాలని ఆదేశించడం జరిగిందన్నారు.

ఈ పర్యటనలో భాగంగా రికార్డులు మరియు రిపోర్టులు క్షుణ్ణంగా తనిఖీ చేశారు.

### జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ ఆదేశాల మేరకు
## రోడ్డు భద్రత నియమాల ఆటో డ్రైవర్లుకు కౌన్సిలింగ్ నిర్వహించిన బాపట్ల పట్టణ సిఐ అహ్మాద్ జానీ



**బాపట్ల, విశ్వం వాయిస్ న్యూస్:** జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ ఆదేశాల మేరకు బాపట్ల పట్టణంలోని ఆటో డ్రైవర్లకు బుధవారం బాపట్ల పట్టణ పోలిస్ స్టేషన్ ఆవరణలో సిఐ అహ్మాద్ జానీ రోడ్డు భద్రత నియమాల పై అవగాహన కల్పించి పలు సూచనలు చేసినారు. ఆటో డ్రైవర్స్ తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగివుండాలి. డ్రైవింగ్ సమయంలో యూనిఫామ్ తప్పకుండ ధరించాలి. ఆటోలకు సంబంధించిన అన్ని రికార్డ్స్ తప్పకుండ జిరాక్స్ కాపీలను ఉంచుకోవాలి. పరిమితికి మించి ప్రయాణికులను తీసికెళ్లరాదు. మద్యం సేవించి ఆటో లను నడుపరాదు టాఫిక్ అంతరాయం కలిగే విధంగా వాహనాలను నిలుపరాదు. రోడ్డు భద్రత నియమాలు తప్పనిసరిగా పాటించాలి. ఆటోలలో ప్రయాణించిన వ్యక్తుల ప్రవర్తన పై అనుమానం వస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలి. ఎవరైన ఆకతాయిలు మహిళల పట్ల, బాలికల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన, వెంటపడి వేధిస్తున్న వెంటనే పోలీసులకు సమాచారం అందించాలి. రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ నేర నియంత్రణలో పోలీస్ శాఖకు సహకరించాలని సూచించారు.

# మచ్చలేని ప్రజా నాయకుడు రోశయ్య



### ఆర్యవైశ్యులకు ఆయనే సేవాస్ఫూర్తి
### మన్యం ఫణి, కూర్మదాసు ప్రభాకర్
### రోశయ్య వర్ధంతి సందర్భంగా వైఎంవిఎ వద్ద విగ్రహావిష్కరణ



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** రాజకీయాలలో మచ్చలేని ప్రజా నాయకుడు మాజీ ముఖమంత్రి, మాజీ గవర్నర్ కొణిజేటి రోశయ్య అని ప్రముఖ వ్యాపారవేత్తలు, వైశ్య ప్రముఖులు మన్యం సంతోష్ ఫణికుమార్, కూర్మదాసు ప్రభాకర్‌లు పేర్కొన్నారు. స్థానిక వైఎంవిఎ హాల్ వద్ద బుధవారం రోశయ్య 3వవర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహాన్ని ఆవిష్కరించా రు.ఎపిఐఐసి మాజీ అధ్యక్షులు శ్రీఘాకోళ్ళపు శివరామ సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో వైట్కఎంవిఎ అధ్యక్షులు మైలవరపు శ్యామలరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమలో ముఖ్య అతిధిగా కూర్మదాసు ప్రభాకర్ పాల్గొనగా, మన్యం సంతోష్ ఫణికుమార్ విగ్రహావిష్కరణ చేశారు. రోశయ్య విగ్రహానికి వైశ్య ప్రముఖులు పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మన్యం ఫని, కూర్మదాసు ప్రభాకర్‌లు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పొట్టి శ్రీరాములు తర్వాత అంతటి గౌరవం పొందిన వైశ్య నాయకుడు రోశయ్య అని అన్నారు. వైశ్యులను దాతృత్వం, సేవా కార్యక్రమాలలో రోశయ్య ముందుండి నడిపిం చారన్నారు. ఆయన ప్రోత్సాహంతోనే రాష్ట్ర వ్యాప్తంగా అనేక వైశ్య సత్రాలు, వైశ్య హాస్టల్స్ నిర్మాణం జరిగి, అనేక మందికి సేవలు అందుతున్నాయన్నారు.సర్పంచ్ నుండి ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, మంత్రి, ముఖ్యమంత్రి, గవర్నర్‌గా అనేక అత్యున్నత పదువులను అలకరించినప్పటికీ ఒక్క అవినీతి మచ్చ ఆయనకు అంటలేదన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆర్థిక మంత్రిగా 16 సార్లు బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన ఘనత రోశయ్యకే దక్కుతుందన్నారు. అనుంగ శిష్యుడు శివరామసుబ్రహ్మణ్యం ద్వారా రోశయ్య అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారని గుర్తు చేసుకున్నారు. రాజకీయాల్లో అజాత శత్రువుగా ఆయన వ్యవహార శ్కెలి చిరస్థాయిగా నిలిచిపోతుందన్నా రు. ప్రతి ఒక్క వైశ్యుడు రోశయ్యను ఆదర్శంగా తీసుకుని సమాజానికి సేవలు అందించాలన్నారు. ఈ సందర్భంగా వృద్ధులకు పింఛన్లు, మహిళలకు చీరలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో వైఎంవిఎ కార్యదర్శి కొనగళ్ళ రవికాంత్, కోశాధికారి కొత్త వెంకట కిశోర్, వైశ్య హాస్టల్ అధ్యక్షులు కోట్ల కనకేష్,మాజీ కార్పొరేటర్‌లు మాటూరి రంగారావు, యిన్నమూరి రాంబాబు,చాంబర్ ట్రస్ట్ బోర్డు కార్యదర్శి పచిగోళ్ళ సురేష్ కుమార్, చాంబర్ డైరెక్టర్ పులవర్తి వెంకటేష్, వైశ్య ప్రముఖులు పొలసానపల్లి హనుమంతరావు, బూర్లగడ్డ వెంకట సుబ్బారాయుడు, మద్దుల మురళీకృష్ణ, డాక్టర్ చెక్కా మార్యండేయ గుప్త, శ్రీఘాకొల్లి సూర్య మాణిక్యం, మైలవరపు నాగేంద్రప్రసాద్, గమిని రంగయ్య, బంగారు భాస్కర్ గుప్త, బొండాడ ప్రభాత్, నాళం లోక విశ్వ కళ్యాణ్, చిలకల రమేష్, కొత్త దానేష్,వైశ్య లేడిస్ అసోయేషన్ అధ్యక్షురాలు గ్రంధి పద్మ, కార్యదర్శి పాబోలు శ్రీదేవి, కోశాధికారి సిహెచ్ శ్రీకన్య తదితరులు పాల్గొన్నారు.

# రాజమండ్రిని వారసత్వ నగరంగా గుర్తించండి
### - హృదయ్ స్కీమ్ లో చేర్చండి
### - కేంద్రానికి ఎం.పీ పురందేశ్వరి వినతి

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** వెయ్యేళ్ళ సుదీర్ఘచరిత్ర గల రాజమండ్రి నగరాన్ని హెరిటేజ్ సిటీగా గుర్తించి హృదయ్ స్కీమ్ ద్వారా అభివృద్ధి చెందేలా చూడాలని రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తూర్పు గోదావరి జిల్లాలో గోదావరి నది ఒడ్డున ఉన్న రాజమండ్రి దేశంలోనే ప్రధాన పురాతన నగరాలలో ఒకటని ఆమె పేర్కొన్నారు. ఈమేరకు పార్లమెంట్ లో రూల్ 373 కింద విన్నవించారు. రాజరాజనరేంద్రుడు పరిపాలించిన ఈ పుణ్యభూమిపై ఆనాడు ఆదికవి నన్నయ మహాభారతాన్ని తెలుగులోకి అనువ దించారని, తద్వారా రాజమహేంద్రవరం తెలుగు భాష జన్మస్థలంగా ప్రసిద్ధి చెందిందని గుర్తుచేశారు. వేదాలకు నిలయంగా,రాజకీయ, వ్యవసాయ, సాహిత్య, ఆర్థిక,





సామాజిక, సాంస్కృతిక నేపథ్యాలకు ప్రసిద్ధి చెందిన ఈ చారిత్రక నగరం "ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక రాజధాని"గా కూడా వ్యవహరిస్తారని ఎంపీ పురందేశ్వరి వివరించారు. గొప్ప సంఘ సంస్కర్త కందుకూరి వీరేశలింగం, ఈ భూమిపైనే జన్మించారని పేర్కొన్నారు. ఎంతో చారిత్రక,సాంస్కృతిక సంపద ఉన్నప్పటికీ రాజమండ్రికి తగిన గుర్తింపు ఇంకా రాలేదని ఎంపీ పురందేశ్వరి ప్రస్తావిస్తూ, రాజమండ్రికి హెరిటేజ్ సిటీ హెూదాను అందించడం దాని గొప్ప వారసత్వాన్ని గౌరవించడమే కాకుండా సాంస్కృతిక సంరక్షణ, ప్రచారానికి ఊతమిచ్చినట్లు కాగలదని పేర్కొన్నారు. ముఖ్యంగా మరింత మంది పర్యాటకులను ఆకర్షించడానికి తద్వారా స్థానిక ఆర్థిక వ్యవస్థను పెంచడానికి వీలువుతుందని తెలిపారు. వారసత్వ ప్రదేశాల పరిరక్షణకు అవసరమైన నిధులు,మౌలిక సదుపాయాలు కూడా హెరిటేజ్ సిటీ హెూదా వలన లభిస్తాయని ఆమె పేర్కొన్నారు. ఈ గుర్తింపు ద్వారా భవిష్యత్ తరాలకు మన సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడ్డంతో పాటు జాతీయ, ప్రపంచ వేదికపై రాజమండ్రి గొప్ప చరిత్ర, సంస్కృతి ఆవిష్కృతమ వుతాయని ఎంపీ పురందేశ్వరి వివరించారు.

కావున కేంద్ర ప్రభుత్వం ఈ నగరానికి హెరిటేజ్ సిటీ హెూదాగా గుర్తించి, హృదయ్ స్కీమ్ ద్వారా అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు.

## పెదపూడి పాస్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో "మెగా గ్రాండ్ ఐక్య క్రిస్మస్" సిల్వర్ జూబ్లీ సెలబ్రేషన్స్
## అందరి జీవిన విధానంలో క్రీస్మస్ ఆనందం, సంతోషం వెల్లివిరియాలి
### అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి

**పెదపూడి, విశ్వం వాయిస్ న్యూస్:** పెదపూడి మండలం పాస్టర్స్ అసోసియేషన్ (పీఎంపీఏ) ఆధ్వర్యంలో మెగా గ్రాండ్ ఐక్య క్రిస్మస్ సిల్వర్ జూబ్లీ సెలబ్రేషన్స్ బుధవారం పెదపూడి మండలం సీఆర్ఎస్ఏ గొల్లల మామిడాడ ఫ్యామిలీ హెల్త్ క్లబ్ లో ఘనంగా జరిగింది. పెదపూడి మండలం పాస్టర్స్ అసోసియేషన్ ప్రారంభించి నేటికి 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భాన్ని పురస్క రించు కొని పెదపూడి మండల పాస్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో "మెగా గ్రాండ్ ఐక్య క్రిస్మస్" తో పాటు సిల్వర్ జూబ్లీ సెలబ్రేషన్ కార్యక్రమంలో పాల్గొన్న అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథులుగా అనపర్తి నియోజక వర్గం శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, పెదపూడి మండల ఎన్డీఏ కూటమి ఇతర ప్రజా ప్రతినిధులతో హాజరై క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియ జేసిన అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి



రామకృష్ణారెడ్డి. ఈ సంద ర్భంగా అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామ కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. యావత్తు ప్రపంచం అంతటా జరుపు కునే ఏకైక పండుగ క్రిస్మస్ అని ప్రజానీకానికి అంద రికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. మత సామరస్యానికి, శాంతికి క్రైస్తవులు సదృశ్యంగా కనిపి స్తారని ఆయన తెలిపారు. మానవళి అందరి జీవన విధానంలోను క్రిస్మస్ సంతోషం, ఆనందం, వెల్లు విరియాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి ఆకాంక్షించారు. పెదపూడి మండలం పాస్టర్స్ అసోసి యేషన్ సభ్యులు చేసిన విజ్ఞప్తి మేరకు పెదపూడి మం డలం పరిధిలో పాస్టర్స్ కు అనువైన స్థలాన్ని గుర్తించి కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి తన వంతుగా కృషి చేస్తానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో పెదపూడి మండలం పాస్టర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రెవ.డా.ఎస్. జాన్ దేవిస్, సెక్రెటరీ రెవ.డా.బి. ప్రేమ శేఖర్, ట్రెజరరీ రెవ.డా.పి. విల్సన్ బాబు, వైస్ ప్రెసిడెంట్ రెవ.డా.వై. చంద్రపాల్, జాయింట్ సెక్రెటరీ రెవ.డా.పి. సామ్యూల్ రాజు, జాయింట్ సెక్రెటరీ రెవ.ఎల్. సదానరావు, తూర్పుగోదావరి జిల్లా క్రిస్టియన్ సెల్ ప్రధాన కార్య దర్శి విజయరావు, మాజీ జడ్పీటీసీ వరప్రసాద్, పెద పూడి మండల NDA నాయకులు, గొల్లల మామి డాడ గ్రామ NDA నాయకులు, కార్యకర్తలు, ఎదపూడి మండల పాస్టర్స్ అసోసియేషన్ సభ్యులు, క్యాబినెట్, PMPA ఎడ్వయిజరీ బోర్డ్ సభ్యులు, పాస్టర్స్, దైవజనులు పాల్గొన్నారు.





### బిక్కవోలులో శ్రీ కుమార సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని
# దర్శించుకున్న అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి

**బిక్కవోలు, విశ్వం వాయిస్ న్యూస్:**
బిక్కవోలు మండలం బిక్కవోలులో శ్రీ గోలింగేశ్వర కుమార సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానంలో శ్రీ కుమార సుబ్రహ్మణ్యేశ్వర స్వామి షష్ఠి మహెూత్సవం సందర్బంగా వీరభద్రుని సంబరంలో పాల్గొని,శ్రీ కుమార సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని దర్శించుకున్న అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి. ఈ కార్యక్రమంలో బిక్కవోలు మండల NDA నాయకులు, బిక్కవోలు గ్రామ NDA నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## సినీ వాయిస్ CINEMA

## ప్రేక్షకులను అబ్బురపరిచే
# కేతిక శర్మ వైబ్రెంట్ లుక్స్

కేతికా శర్మ ఎంటర్‌టైన్‌మెంట్ ఇండస్ట్రీలో వర్ధమాన తార. ఆమె తన పని ద్వారా చాలా మంది దృష్టిని ఆకర్షించింది. 2021లో, ఆమె తెలుగు ఓటీటీ ప్లాట్‌ఫారమ్ ఎహెచ్‌ఏ కోసం ప్రమోషనల్ వీడియోలో భాగమైంది. ఈ వీడియోలో అల్లు అర్జున్ ఉన్నారు. ఇది ఆమె ప్రజాదరణ పొందేందుకు మరియు ఆమె అభిమానులతో కనెక్ట్ కావడానికి సహాయపడింది. 2022లో వచ్చిన రంగరంగ వైభవంగా చిత్రంలో ఆమె కీలక పాత్రలు పోషించారు. ఈ రొమాంటిక్ డ్రామాకి గిరీశయ్య దర్శకత్వం వహించారు. దీనిని బి.వి.ఎస్.ఎన్. శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర బ్యానర్‌పై ప్రసాద్. ఈ చిత్రంలో పంజా వైష్ణవ్ తేజ్‌తో పాటు కేతిక శర్మ నటించారు. ఈ చిత్రానికి సంగీతం దేవి శ్రీ ప్రసాద్ స్వరాలు సమకుర్చారు. ఆమె ప్రతిభను చాటడంలో ఈ సినిమా కీలక పాత్ర పోషించింది. కేతిక తన చురుకైన రూపానికి ప్రసిద్ధి చెందింది. ఆమె దృష్టిని ఆకర్షించే ప్రత్యేకమైన శైలిని తెస్తుంది. ఆమె ఫ్యాషన్ ఎంపికలు ఆమె సజీవ వ్యక్తిత్వాన్ని ప్రతిబింబిస్తాయి. ఆమె బోల్డ్ లుక్స్ మరియు మనోహరమైన ఉనికిని అభిమానులు అభినందిస్తున్నారు. ఇన్‌స్టాగ్రామ్‌లో, కేతికా తన జీవితంలోని సంగ్రహావలోకనాలను పంచుకుంది. లేత నీలం రంగు దుస్తులు ధరించిన ఫోటోను ఆమె ఇటీవల పోస్ట్ చేసింది. ఈ డ్రెస్ ఆమె ఉల్లాసభరితమైన వైపు హైలైట్ చేస్తుంది. నేపథ్యం పచ్చదనంతో నిండి, అందమైన వాతావరణాన్ని సృష్టిస్తుంది. ఆమె క్యాప్షన్‌లో, ఆ క్షణాన్ని సరదాగా మరియు కళాత్మకంగా వివరించింది.

## దృష్టి, వినికిడి లోపం ఉన్న వారి కోసం ప్రత్యేక ఏర్పాట్లు ..!



అల్లు అర్జున్, సుకుమార్ కాంబోలో రూపొందిన పుష్ప 2 సినిమా సందడి షురూ అయ్యింది. డిసెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా సినిమా విడుదల కాబోతున్నా ముందు రోజే యూఎస్‌తో పాటు తెలుగు రాష్ట్రాల్లో భారీ ఎత్తున ప్రీమియర్ షోలు వేస్తున్నారు. బాక్సాఫీస్ వద్ద భారీ విజయాల ను సొంతం చేసుకుంటూ వెళ్తున్న సుకుమార్ రూపొందించిన ఈ సినిమా రూ.1000 కోట్లకు పైగా ప్రీ రిలీజ్ బిజినెస్ చేసింది. పుష్ప 1 భారీ విజయాన్ని సొంతం చేసుకున్న నేపథ్యంలో ఈ సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి. అంచనాలకు ఏమాత్రం తగ్గకుండా రికార్డ్ స్థాయి వసూళ్లు ఈ సినిమా సాధిస్తుంది అనే నమ్మకం ప్రతి ఒక్కరు వ్యక్తం చేస్తున్నారు. ఈ సినిమాను నిర్మాతలు మైత్రి మూవీ మేకర్స్ చాలా దూరం తీసుకు వెళ్తున్నారు. పదుల సంఖ్యల థియేటర్లలో ఈ సినిమాను విడుదల చేయడంతో పాటు అత్యధిక స్క్రీన్స్‌లో సినిమాను విడుదల చేయబోతున్నారు. ఇక ఈ సినిమాను దృష్టి లోపం ఉన్న వారికి, వినికిడి లోపం ఉన్న వారికి చేరువ చేయడం కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేయడం జరిగిందని మైత్రి మూవీ మేకర్స్ వారు అధికారికంగా ప్రకటించారు. యాక్సెస్ యాప్‌లతో దృష్టి, వినికిడి లోపం ఉన్న వారు బిగ్ స్క్రీన్‌పై పుష్ప 2ను ఎక్స్‌పీరియన్స్ చేయవచ్చు అంటూ అధికారికంగా మైత్రి వారు ప్రకటించారు. ఈ యాప్స్‌లో ఉండే ప్రత్యేక ఏర్పాట్ల వల్ల సినిమాను అందరికీ చేరువ చేసే అవకాశం ఉందని వారు పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు పుష్ప 2ను ఎంజాయ్ చేయాలనే ఉద్దేశ్యంతో ఈ ఏర్పాటు చేసినట్లుగా అధికారికంగా ప్రకటించారు.

## సూపర్ స్టార్ సినిమాలో
# నటించకుండా ఉండాల్సింది : ఖుష్బు



నటీనటులు తమ సినీ కెరీర్‌లో కొన్ని పాత్రలు చేయడం ద్వారా ఎంతో గుర్తింపు దక్కించుకుంటారు, కొన్ని పాత్రలు చేయడం ద్వారా విమర్శలు పొందుతారు. వారికి వ్యక్తిగతంగా కొన్ని సినిమాలు తాము ఆ సినిమాలో నటించకుండా ఉంటే బాగుండేది అని అనుకుంటూ ఉంటారు. ప్రతి ఒక్కరికీ ఏదో ఒక సినిమా విషయంలో, ఏదో ఒక పాత్ర విషయంలో అలాంటి ఫీలింగ్ ఉంటుంది. స్టార్ హీరోయిన్‌గా వెలుగు వెలిగి, ఇప్పుడు క్యారెక్టర్ ఆర్టిస్టుగా వరుసగా సినిమాలు ఖుష్బూ సినిమాకి సైతం ఒక సినిమాలో చేయకుండా ఉంటే బాగుండేది అనుకుందట. అది సూపర్ స్టార్ రజనీకాంత్ సినిమా కావడం విశేషం. ఇటీవల ఆమె ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. రజనీకాంత్ అన్నాత్తే సినిమా గురించి దర్శకుడు నాకు చెప్పిన సమయంలో కథ ఒకలా ఉంటే, తీసిన తర్వాత మరోలా అయ్యింది. కథ నాకు చెప్పిన విధానం నచ్చింది. ఆ కథ, పాత్ర నచ్చడంతో సినిమాలో నటించేందుకు ఒప్పుకున్నాను. కానీ తీరా సినిమా ప్రారంభం తర్వాత మొత్తం మారిపోయింది. తాను షూటింగ్ సమయంలోనే అడిగినా తప్పని పరిస్థితుల్లో కాస్త స్క్రిప్ట్ మార్చినట్లుగా అన్నారు. అయినా సరే అని సినిమాలో నటించాను. నాకు పాత్ర గురించి చెప్పిన సమయంలో మీనాను రజనీకాంత్‌కి జోడీగా నటింపజేయడం లేదని చెప్పారు. సినిమాలో మీనా పాత్ర కీలకంగా ఉంటుందని నేను అనుకున్నాను. రజనీ సర్‌తో ఈ సినిమాలో నాకు పెయిర్ లేదని మొదట దర్శకుడు చెప్పారు. అందుకే నేను ఒప్పుకున్నాను. కానీ షూటింగ్ ప్రారంభం అయిన తర్వాత చాలా మారింది. ఆ విషయంలో నేను చాలా అసంతృప్తి వ్యక్తం చేశాను. సినిమా ఫస్ట్ హాఫ్‌లో కొన్ని సీన్స్‌లో కనిపించిన తాను సెకండ్ హాఫ్‌లో పెద్దగా కనిపించలేదు. దాంతో నాకు సినిమాలో నటించడంపైనే ఆసక్తి లేకుండా పోయింది. అయినా సినిమాలో నటించాల్సిన అవసరం వచ్చింది అంటూ ఖుష్బు చెప్పుకొచ్చింది. ఖుష్బూ ఈమధ్య కాలంలో నటించిన చాలా సినిమాలు బాక్సాఫీస్ వద్ద నిరాశపరిచాయి.

## క్రీడా వాయిస్

## గుజరాత్ వర్సెస్ బెంగళూరు.. ఉత్కం'టై'!



ప్రోకబడ్డీ సీజన్ 11లో బెంగళూరు బుల్స్, గుజరాత్ జెయింట్స్ మధ్య ఉత్కంఠగా సాగిన మ్యాచ్.. చివరకు ఫలితం తేలకుండానే ముగిసింది. వరుసగా నాలుగు ఓటముల తర్వాత బెంగళూరు బుల్స్.. ఎట్టకేలకు ఓ పాయింట్‌ను ఖాతాలో వేసుకుంది. పోరులో బెంగళూరు బుల్స్ 34-34తో గుజరాత్ జెయింట్స్‌తో టై చేసుకుంది. ఈ మ్యాచ్ ఆరంభంలో గుజరాత్ దూకుడుగా ఆడింది. వరుస పాయింట్స్‌తో దుమ్మురేపింది. కానీ బెంగళూరు బుల్స్ కూడా ధీటుగా బదులిచ్చింది. ఆ జట్టు ఆటగాళ్లు నితిన్ రావల్, భగవాల్, ప్రతీక్ సత్తా చాటడంతో ఫస్టాఫ్ ముగిసే సమయానికి బెంగళూరు బుల్స్ 15-13తో రెండు పాయింట్ల ఆధిక్యం సాధించింది.విరామం తర్వాత గుజరాత్ జూలు విధల్చడంతో మ్యాచ్ హోరాహోరీగా సాగింది. నువ్వా-నేనా అన్నట్లు ఇరు జట్ల ఆటగాళ్లు మైదానంలో తొడ కొట్టారు. రైడింగ్‌లో సత్తా చాటిన గుజరాత్ టైటాన్స్.. బెంగళూరు విజయాన్ని అడ్డుకుంది. ముఖ్యంగా రాకేష్ 7 రైడింగ్ పాయింట్స్‌తో గుజరాత్ ఓటమిని తప్పించాడు. బెంగళూరు కూడా గట్టిగా పోరాడటంతో ఈ మ్యాచ్ టైగా ముగిసింది. బెంగళూరు బుల్స్ తరఫున నితిన్(7), ప్రదీప్(6) టాప్ స్కోరర్లుగా నిలవగా.. గుజరాత్ తరఫున రాకేష్‌తో పాటు నీరజ్ కుమార్(5) సత్తా చాటారు.మరో మ్యాచ్‌లో యు ముంబా 43-29తో పుణెరి పల్టాన్‌ను చిత్తు చేసింది. అజిత్ చౌహాన్(12) యు ముంబా విజయంలో కీలక పాత్ర పోషించాడు. మ్యాచ్ ఆరంభంలో పుణెరి పల్టాన్ అద్భుత ప్రదర్శన కనబర్చింది. యు ముంబాను ఒకసారి ఆలౌట్ చేసి 19-16 పాయింట్లతో ఆధిక్యంలో నిలిచింది. కానీ సెకండాఫ్‌లో ఆ జట్టు పూర్తిగా తేలిపోయింది. జూలు విధిల్చిన యు ముంబా రైడింగ్, ట్యాక్లింగ్‌లో దుమ్మురేపింది. దాంతో పుణేరి పల్టాన్ రెండు సార్లు ఆలౌటైంది. అజిత్ చౌహన్(12), సోబిర్(5) అసాధారణ ప్రదర్శనతో యుముంబా విజయంలో కీలక పాత్ర పోషించాడు. పుణేరి పల్టాన్ తరఫున పంకజ్ మోహితే(9) రాణించాడు.

# గోప్యత కోసమే ఉదయ్‌పుర్‌లో పెళ్లి చేసుకుంటున్నా



భారత బ్యాడ్మింటన్ స్టార్, మాజీ వరల్డ్ ఛాంపియన్ పీవీ సింధు పెళ్లి పీటలెక్కేందుకు సిద్ధమైంది. హైదరాబాద్‌కు చెందిన వ్యాపారవేత్త వెంకట దత్త సాయిని ఆమె వివాహమాడనుంది. డిసెంబర్ 22న సింధు-దత్తసాయి వివాహం.. రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్‌లో వైభవంగా జరగనుంది. అనంతరం డిసెంబర్ 24న హైదరాబాద్‌లో రిసెప్షన్ నిర్వహించనున్నారు. పారిస్ ఒలింపిక్స్ ముగియగానే పెళ్లి చేసుకుందామని భావించినట్లు తాజాగా ఓ ఇంటర్వ్యూలో సింధు తెలిపింది. కానీ వరుస టోర్నీలో తీరిక లేకుండా ఉండటం వల్ల వివాహం ఆలస్యమైందని పేర్కొంది. తాను వివాహం చేసుకోబోయే వెంకట దత్తసాయి తనకు చిన్నప్పటి నుంచి తెలుసని సింధు చెప్పుకొచ్చింది.తమ రెండు కుటుంబాల మధ్య ఎప్పట్నుంచో పరిచయం ఉందని పేర్కొంది. గోప్యత కోసమే ఉదయ్‌పూర్‌లో పెళ్లి చేసుకుంటున్నా మని స్పష్టం చేసింది. తనకు కాబోయే భర్త బ్యాడ్మింటన్ ఆడరని, కానీ తన మ్యాచ్‌లను చూస్తాడని చెప్పుకొచ్చింది. 'వెంకట్ నాకు ఫ్యామిలీ ఫ్రెండ్. అతనికి ఓ కంపెనీ ఉంది. ఆ కంపెనీ వ్యవహారాల్లో ఆయన బిజీగా ఉంటారు. నాకు తీరిక లేని షెడ్యూల్ ఉంటుంది. దాంతో మేం ఎక్కువగా కలుసుకోలేదు. వెంకట్ బ్యాడ్మింటన్ ఆడరు. కానీ నా మ్యాచ్‌లు చూస్తారు. అతనికి క్రీడలంటే ఇష్టమే. కానీ వ్యాపారం వైపు వెళ్లారు. బిజినెస్ అడ్మినిస్ట్రేషన్, డేటా సైన్స్‌లో డిగ్రీలు పొందారు. ప్రస్తుతం సొంత కంపెనీ ప్రోసిడెక్స్ టెక్నాలజీస్‌కు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా ఉన్నారు. పెళ్లి తర్వాత కూడా బ్యాడ్మింటన్‌లో కొనసాగిస్తా. ఫిట్‌నెస్ కాపాడుకోవడంపై ఫోకస్ పెడుతాను. ఫిట్‌గా ఉంటే లాస్ ఏంజెలెస్ ఒలింపిక్స్ 2028లో కూడా బరిలోకి దిగుతా. గాయాలు కాకుండా మంచి ఫిట్‌నెస్‌తో ఉంటే అది కష్టమేమీ కాదు. 'అని పీవీ సింధు చెప్పుకొచ్చింది.సింధుకు కాబోయే భర్త సాయి వెంకట దత్తాకు ఘన వారసత్వం ఉంది. అతని తండ్రి గౌరెల్లి వెంకటేశ్వరరావు ఆదాయపు పన్ను శాఖలో మాజీ ఆఫీసర్. ప్రస్తుతం సాయి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా ఉన్న ప్రోసిడెక్స్ టెక్నాలజీస్ సంస్థను ఆయనే స్థాపించారు. సాయి తల్లి లక్ష్మి. ఆమె తండ్రా భాస్కరరావు హైకోర్ట్ జడ్జిగా రిటైర్మెంట్ అయ్యారు. భాస్కరరావు అన్న ఉజ్జిని నారాయణరావు సీపీఐ పార్టీ తరఫున నల్గొండ జిల్లా మునుగోడు మాజీ ఎమ్మెల్యే. జిందాల్ సౌత్ వెస్ట్(జేఎస్‌డబ్ల్యూ)తో ప్రొఫెషనల్ కెరీర్‌ను ప్రారంభించిన సాయి.. జేఎస్‌డబ్ల్యూ సహ యజమానికిగా ఉన్న ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు వ్యవహారాల్ని కూడా చూసుకున్నాడు.

## బ్యాటింగ్ స్థానంపై ఆలోచించడం లేదు..
# తుది జట్టులో అవకాశం దక్కితే చాలనుకుంటున్నాను

బ్యాటింగ్ స్థానంపై ఆలోచించడం లేదని, తుది జట్టులో అవకాశం దక్కితే చాలనుకుంటున్నానని టీమిండియా స్టార్ బ్యాటర్ కేఎల్ రాహుల్ అన్నాడు. ఐదు టెస్ట్‌ల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భాగంగా అడిలైడ్ వేదికగా శుక్రవారం నుంచి ప్రారంభమయ్యే పింక్ బాల్ టెస్ట్‌లో ఆతిథ్య ఆసీస్‌తో టీమిండియా అమీతుమీ తేల్చుకోనుంది. పెర్త్ వేదికగా జరిగిన తొలి టెస్ట్‌లో 295 పరుగుల భారీ తేడాతో విజయం సాధించిన టీమిండియా.. పింక్ బాల్ టెస్ట్‌లోనూ అదే జోరు కొనసాగించాలనుకుంటోంది. వ్యక్తిగత కారణాలతో తొలి టెస్ట్‌కు దూరమైన కెప్టెన్ రోహిత్ శర్మ అందుబాటులోకి వచ్చాడు. రోహిత్ శర్మ గైర్హాజరీలో ఓపెనర్‌గా బరిలోకి దిగిన కేఎల్ రాహుల్ అద్భుత ప్రదర్శన కనబర్చాడు. తొలి ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్‌కు కఠినంగా ఉన్న పరిస్థితుల్లో 70కి పైగా బంతులు ఎదుర్కొని 26 పరుగులు చేశాడు. రెండో ఇన్నింగ్స్‌లో 77 పరుగులతో రాణించాడు.కాన్‌బెరా వేదికగా ప్రెసిడెంట్ ఎలెవెన్‌తో జరిగిన పింక్ బాల్ టెస్ట్‌లో రోహిత్ శర్మ ఓపెనర్‌గా కాకుండా మిడిలార్డర్‌లో బ్యాటింగ్ చేశాడు. దాంతో అడిలైడ్ వేదికగా జరిగే రెండో టెస్ట్‌లో ఓపెనర్‌గా ఎవరు? ఆడుతారా? అనేది సందేహంగా మారింది. ఈ మ్యాచ్ నేపథ్యంలో బుధవారం మీడియాతో మాట్లాడిన కేఎల్ రాహుల్‌ను ఇదే విషయంపై ప్రశ్నించగా.. ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. 'నాకు తుది జట్టులో చోటు దక్కడమే ముఖ్యం. బ్యాటింగ్ ఆర్డర్‌లో ఎక్కడైనా ఆడేందుకు సిద్ధంగా ఉన్నాను. జట్టు ప్రయోజనాల కోసం ఏ స్థానంలోనైనా ఆడుతా. ఓపెనర్‌గా అయినా.. మిడిలార్డర్‌లో ఆడినా జట్టును గెలిపించేందుకు ప్రయత్నిస్తాను. ఇప్పటి వరకు నా కెరీర్‌లో వేర్వేరు స్థానాల్లో బ్యాటింగ్ చేశాను. ఇప్పటికీ చాలా సార్లు నేను టెస్ట్‌ల్లో.. వన్డేల్లో విభిన్నమైన స్థానాల్లో బ్యాటింగ్ చేశాను. దాంతో కాస్త మార్పు వచ్చింది. ఇప్పుడు ఏ స్థానంలో ఆడాలో నాకు క్లారిటీ ఉంది.

## టీమిండియా మరో ఆసక్తికర పోరు



బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో తొలి మ్యాచ్‌లో ఘన విజయం సాధించిన టీమిండియా మరో ఆసక్తికర పోరుకు సిద్ధమైంది. డిసెంబర్ 6 నుంచి అడిలైడ్ వేదికగా ఆస్ట్రేలియాతో రెండో టెస్టు తలపడనుంది. పింక్ బాల్‌తో జరగనున్న ఈ డే/నైట్ టెస్టు భారత కాలమాన ప్రకారం ఉదయం 9.30 గంటలకు మొదలవుతుంది. అయితే ఈ టెస్టులో టీమిండియా తుదిజట్టులో మార్పులు చోటు చేసుకోనున్నాయి. వ్యక్తిగత కారణాలతో, గాయంతో దూరమైన రోహిత్ శర్మ, శుభ్‌మన్ గిల్ తిరిగి భారత జట్టుకు అందుబాటులోకి రావడంతో విన్నింగ్ కాంబినేషన్ తప్పక మార్చాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ ఇద్దరూ ఇప్పటికే పింక్ బాల్ వార్మప్ మ్యాచ్‌లో బరిలోకి దిగారు. గిల్ అర్ధశతకం సాధించి మంచి లయలోనే కనిపించాడు. రోహిత్ శర్మ పేలవ ఫామ్ కొనసాగిస్తూ మూడు పరుగులకే వెనుదిరిగినప్పటికీ సారథిగా, ప్రధాన బ్యాటర్‌గా జట్టుకు అతను అత్యంత కీలకం.అయితే గులాబీ బంతి టెస్టులో రోహిత్ శర్మ ఓపెనర్‌గానే బరిలోకి దిగనున్నాడు. ఈ నేపథ్యంలో కేఎల్ రాహుల్ ఓపెనర్ స్థానాన్ని కోల్పోనున్నాడు. యశస్వీ జైస్వాల్‌తో కలిసి కేఎల్ రాహుల్ తొలి టెస్టులో భారత ఇన్నింగ్స్ ఆరంభించిన విషయం తెలిసిందే. జైస్వాల్‌తో కలిసి ఆస్ట్రేలియాలో రికార్డు ఓపెనింగ్ భాగస్వామ్యం నెలకొల్పాడు. కానీ హిట్‌మ్యాన్ రాకతో ఆరో స్థానంలో బ్యాటింగ్ చేయనున్నాడు. మరోవైపు రోహిత్-గిల్ రాకతో ధ్రువ్ జురెల్, దేవదత్ పడిక్కల్ తుదిజట్టులో చోటు కోల్పోనున్నారు. వాషింగ్టన్ సుందర్ తన స్థానాన్ని నిలబెట్టుకోనున్నాడు. అలాగే బుమ్రా, సిరాజ్‌తో పాటు హర్షిత్ రాణా పేస్ బాధ్యతలు మోయనున్నారు. కాగా, తొలి టెస్టులో భారత్ 295 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఇతర జట్ల ఫలితాలపై ఆధారపడకుండా టీమిండియా డబ్ల్యూటీసీ ఫైనల్‌కు చేరాలంటే.. ఈ అయిదు టెస్టుల సిరీస్‌ను 5-0, 4-1, 4-0 లేదా 3-0తో గెలవాల్సి ఉంది.

ఆస్ట్రేలియాతో రెండో టెస్ట్ భారత తుది జట్టు(అంచనా):

యశస్వి జైస్వాల్, రోహిత్ శర్మ, శుభ్‌మన్ గిల్, విరాట్ కోహ్లి, రిషభ్ పంత్, కేఎల్ రాహుల్, నితీశ్ కుమార్ రెడ్డి, వాషింగ్టన్ సుందర్, మహమ్మద్ సిరాజ్, హర్షిత్ రాణా, జస్‌ప్రీత్ బుమ్రా.భారత జట్టు: రోహిత్ శర్మ (కెప్టెన్), యశస్వీ జైస్వాల్, శుభ్‌మన్ గిల్, అభిమన్యు ఈశ్వరన్, విరాట్ కోహ్లి.

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by **KHANDAVELLI SUNIL KUMAR,** H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: **KHANDAVELLI SUNIL KUMAR.** RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com